RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, జూలై 4, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 72 | పేజీలు: 8 | వెల : రూ.1



తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలర్ట్
7రోజుల పాటు దంచికొట్టనున్న వర్షాలు



# రేవంత్ సంక్షేమం 2.0

హైదరాబాద్, జూలై 3, ( వాయిస్ టుడే ) : "సినిమా అసలు కథ ఇప్పుడే మొదలైంది..." అంటూ మాస్ హీరోలు ఇంటర్వెల్ బ్యాంగ్ తర్వాత డైలాగ్ కొడితే థియేటర్లలో ఈలలు పడతాయి. సరిగ్గా ఇదే ఫార్ములాను ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా ఫాలో అవుతోంది. తొలి రెండున్నరేళ్లు ఎన్నికల ట్రైలర్లు, ఉపఎన్నికల స్పెషల్ షోలు, రాజకీయ ట్విస్టుల స్క్రీన్‌ప్లేతో సరిపెట్టిన పాలకులు... "ఇక నుంచి అసలు సినిమా చూపిస్తాం" అంటూ సెకండాఫ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేశారు.మొన్నటివరకు "ఎన్నికలు... ఓట్లు..." అంటూ పొలిటికల్ థ్రిల్లర్ చూపించిన నేతలు, ఇప్పుడు హఠాత్తుగా "పరిపాలన... డెవలప్‌మెంట్..." అంటూ క్లాస్ డైలాగులు అందుకున్నారు. అంటే ఇప్పటివరకు జరిగింది కేవలం వార్మప్ మాత్రమేనట, అసలు మ్యాచ్ ఇప్పుడే మొదలైందన్నమాట!సినిమాలో సెకండాఫ్ అనగానే పాత క్యారెక్టర్లు మాయమై, కొత్త ముఖాలు ఎంట్రీ ఇవ్వడం కామన్ కదా. ఇక్కడ కూడా అదే సీన్ రిపీట్ అయింది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల భారీ బదిలీలతో కొత్త 'కాస్టింగ్' సెట్ చేశారు. పర్ఫార్మెన్స్ అదిరిపోతే క్లైమాక్స్ వరకు స్క్రీన్‌పై ఉంటారు... లేదంటే "మీ క్యారెక్టర్ ఇక్కడితో ముగిసింది సార్" అంటూ ప్యాకప్ చెప్పేసి లూప్ లైన్‌లో

- మిగతా 2వ పేజీలో

# పీక్స్‌కు చేరిన వార్





హైదరాబాద్, జూలై 3, ( వాయిస్ టుడే ) : తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య వార్ పీక్స్ కు చేరుకుంటుంది. ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తున్న విపక్షాన్ని కట్టడి చేసేందుకు అధికార పక్షం చర్చకు సవాల్ విసురుతుంది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు వీధి పోరాటాలకు దిగుతున్నట్లున్నాయి. దీంతో తెలంగాణలో రణరంగాన్ని తలపిస్తుంది. పోలీసులకు తలనొప్పిగా మారుతోంది. ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు రోడ్లపైకి వస్తుండటంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని రోజులుగా ఒకరిపై ఒకరు ఛాలెంజ్ లు విసురుకుంటుండటంతో పాటు చర్చకు సిద్ధమంటూ బయటకు వస్తుండటంతో పోలీసులు విపక్ష నేతలను అరెస్ట్ చేయాల్సి వస్తుంది. తెలంగాణలో మంత్రులు వర్సెస్ మాజీ మంత్రుల మధ్య మాటల యుద్ధం మొదలయింది. గురుకులాల టెండర్లలో అవినీతి ఆరోపణలపై సవాళ్లు, ప్రతిసవాళ్లు ఒకరినొకరు విసరుకున్నారు. ఉదయం గన్‌పార్క్‌కు మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, అజరుద్దీన్ లు చేరుకున్నారు. తాము గురుకులాల టెండర్లలో అవినీతి ఆరోపణలపై చర్చించేందుకు సిద్ధమని ప్రకటించారు. కేటీఆర్, హరీశ్ రావు చర్చకు రావాలని మంత్రులు పిలుపు నిచ్చారు. అయితే తెలంగాణ భవన్ వద్ద మాజీ మంత్రి హరీశ్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గన్ పార్క్ వద్దకు చర్చించడానికి బయలుదేరిన హరీశ్ రావును పోలీసులు అడ్డుకున్నారు. చివరకు హరీశ్ రావును అదుపులోకి తీసుకున్నారు. హరీశ్ రావుతో పాటు బీఆర్ఎస్ నేతలను కూడా అరెస్ట్ చేశారు.. అయితే దీనిపై బీజేపీ నేతలు వ్యంగాస్త్రాలు విసిరారు. ఇద్దరూ నాటకాలను కట్టిపెట్టండంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇద్దరూ కావాలని సమస్యలను పక్కదోవపట్టించేందుకు ఈ రకమైన డ్రామాలకు తెరతీస్తున్నారని బీజేపీ నేతలు

- మిగతా 2వ పేజీలో

# కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు లేఖ రాస్తున్న..

## రాత పూర్వకంగా జావాబివ్వాలి : మంత్రి జూపల్లి



హైదరాబాద్ : నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను ఈ రోజు కి కూడా ..ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అన్నట్లు బీఆర్ఎస్ తీరు ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. తాము చేసిన అప్పులు మూడు లక్షల పదిహేడు వేల పదిహేను కోట్లు అని ఒక సారి, మూడు లక్షల 85,340 కోట్లు మాత్రమే అని మరో సారి కేటీఆర్ చెప్పాడు. 4 లక్షల 26 వేల 99 కోట్ల అప్పు అని ఒక సారి,4 లక్షల 17 వేల 496 మాత్రమే అని మరోసారి హరీష్ రావు చెప్పాడు. హరీష్ రావు, కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నారా. నా మాటకు కట్టుబడి ఉన్నా.. రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు లేఖ రాస్తున్న.. రాత పూర్వకంగా సమాధానం ఇవ్వాలి. వాట్సాప్ ,మెయిల్ , స్పీడ్ పోస్ట్ ద్వారా ఈ లేఖ ను సీల్డ్ కవర్ లో పంపుతా. నేను చెప్పినదానికి కట్టుబడి ఉన్నా.. మంత్రి పదవి, ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తానని అన్నారు. మీరు చెప్పింది అబద్ధం అయితే వాళ్లు ఏం చేస్తారో చెప్పాలి.. రాత పూర్వకంగా చెప్పాలి. ఏదో మాట్లాడి అసలు దానికి జవాబు చెప్పకుండా తప్పుదారి పట్టిస్తున్నారు. అప్పులు మూడు రకాలుగా ఉంటాయి. బీఆర్ఎస్ హయాంలో అప్పులు, బకాయిలు కలిపి 8,21,651 కోట్ల అప్పులు చేశారు. కార్పొరేషన్లు తెచ్చిన అప్పులతో మాకు సంబంధం లేదు, మేం తేలేదని చెపుతున్నారు.మీరు అప్పులు తేకపోతే ప్రభుత్వ ఖజానా నుంచి ఎందుకు చెల్లించారు. కాళేశ్వరం, పాలమూరు కోసం అప్పులు తెస్తే వాటిని రైతులతో కట్టిస్తారా... మిషన్ భగీరథ పేరుతో తెచ్చిన అప్పులు ఎవరు కడతారు..? మంచి నీళ్లు తాగుతున్న ప్రజలతో కట్టిస్తారా..? కేసీఆర్ అసెంబ్లీ కి రావడం లేదు.. కనీసం మీడియా ను పిలిచి కేసీఆర్ మాట్లాడాలి. 5 గంటలకు నేను ప్రెస్ క్లబ్ కు వస్తా.. అక్కడైనా చర్చకు సిద్ధం. రుజువు చేయపోతే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తారా.. పార్టీని కేసీఆర్ రద్దు చేస్తారా.. సమాధానం తీసుకుని రావాలి. నేను రాజీనామాకు సిద్ధయని అన్నారు. మిస్టర్ హరీష్ రావు, కేటీఆర్.. ఆనాడు పాలమూరు పౌరుషం , చీము ,నెత్తురు ఉండబట్టే మంత్రి పదవికి రాజీనామా చేశా. కుడి భుజం, ఎడమ భుజం అని చెప్పుకున్న మహబూబ్ నగర్ లో ఒక్క సీటు తేలేకపోయారు. నేను రాజీనామా చేశాకే జిల్లాలో 6 సీట్లు బీఆర్ఎస్ కు వచ్చాయి. నా రాజీనామా ప్రభావం

- మిగతా 2వ పేజీలో



## ఎస్ఐఆర్ కార్యక్రమాల పర్యవేక్షణకు

# ప్రత్యేక కమిటీ ఏర్పాటు

## : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 3: రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న స్పెషల్ ఎలక్టోరల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పార్టీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) పనితీరును సమన్వయం చేసేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక సమన్వయ, పర్యవేక్షణ కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఎల్ఏల భాగస్వామ్యాన్ని సమన్వయం చేయడం, వారికి ఎదురయ్యే సందేహాలు, సమస్యలను పరిష్కరించడం, కేంద్ర పార్టీ కార్యాలయం మరియు స్థానిక నాయకత్వం మధ్య సమన్వయం కల్పించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యతగా ఉంటుందని తెలిపారు. అలాగే, కార్యక్రమానికి సంబంధించిన అంశాలను స్థానిక ఇన్‌చార్జీలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ పార్టీ తరఫున ఎస్ఐఆర్ కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎన్నికల సంఘంతో సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఈ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

**కమిటీ సభ్యులు:**

ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, పార్టీ జనరల్ సెక్రటరీ భరత్ కుమార్ సోమా, మాజీ చైర్మన్ మన్నె క్రిషాంక్, మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి, పార్టీ నాయకులు ముజీబుద్దీన్, సుమిత్రా ఆనంద్, రంగినేని అభిలాష్ రావు

ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో పార్టీ తరఫున సమన్వయం, పర్యవేక్షణ, ఎన్నికల సంఘంతో అనుసంధానం వంటి అంశాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించనుంది.

## వీబీజీ రామ్‌జీతో కేంద్రానికి పేరుస్తుందని

# కాంగ్రెస్‌కు అక్కసు

## ::: కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్



కరీంనగర్ : కరీంనగర్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి. వీబీజీ రామ్ జీ పథకం ద్వారా పేదలకు ఎంతగానో మేలు జరగడంతోపాటు గ్రామాల్లో ఆస్తుల సృష్టి జరగబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తే కేంద్రానికి మంచి పేరుస్తుందని అక్కసుతోనే సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. ఈ స్కీం అమలు రాష్ట్రానికి భారం అన్పిస్తే ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లాలే తప్ప కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులు, టీచర్లకు బ్రేక్ ఫాస్ట్, పాలు, లంచ్ సౌకర్యం కల్పించడాన్ని కేంద్ర మంత్రి స్వాగతించారు. ఒకవైపు బ్రేక్ పాస్ట్ సౌకర్యం కల్పిస్తూనే మరోవైపు రాష్ట్రంలో ఏకంగా 10 వేల స్కూళ్లను మూసివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాఠశాలలను మూసివేయడం దుర్మార్గమన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో బాధ్యులపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరగడమే కారణమన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుతోందని, చాపకింద నీరుగా బలపడుతుండటంతో ఓర్వలేకి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై బిగ్ బాస్ షోను తలపించేలా డ్రామాలాడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు అవినీతి పార్టీలేనని, అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అందుకే తెలంగాణ ప్రజలు ఆ రెండు పార్టీలను ఎలిమినేషన్ చేసి డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈరోజు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ కేఏపీపీ చంద్ర టింకు తో కలిసి కరీంనగర్ లోని 37వ డివిజన్ లో రూ.77 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. షాషామహల్ ప్రాంతంలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే: కరీంనగర్ లోనా 37వ డివిజన్ లో రూ.77 లక్షల మన్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. 7వ డివిజన్ లో బీజేపీ గెలవదని చాలా మంది చెప్పారు. కానీ గెలిచి చూపించాం చంద్రను ఆశ్వీరించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం సమస్యల్లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా. మరో వారం రోజుల్లో రూ.50 కోట్ల యూడీఎఫ్ నిధులతో కరీంనగర్ లో రోడ్ల నిర్మాణ పనులను కూడా ప్రారంభించబోతున్నాం.

# హైదరాబాద్‌లో దారుణం: ఫ్రెండ్‌తో వీడియో కాల్ మాట్లాడుతూనే మహిళ ఆత్మహత్య

హైదరాబాద్ నగరంలో తీవ్ర కలకలం రేపిన ఘటనలో, 26 ఏళ్ల వివాహిత హోటల్ గదిలో ఉరేసుకుని ప్రాణాలు తీసుకుంది. స్నేహితురాలితో వీడియో కాల్‌లో మాట్లాడుతూనే ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ హోటల్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, అల్వాల్‌కు చెందిన రేణుక (26) అనే వివాహితకు ఒక బిడ్డ ఉంది. ఆమె గోల్కొండ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తితో కలిసి హోటల్‌లో గది తీసుకుంది. అతనికి కూడా వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారు. గురువారం రాత్రి తాను ఒక వేడుకకు వెళుతున్నానని ఆ వ్యక్తి చెప్పి హోటల్ నుంచి బయటకు వెళ్లాడు. ఒంటరిగా ఉన్న రేణుక, శుక్రవారం తెల్లవారుజామున 12:30 గంటల ప్రాంతంలో తన స్నేహితురాలికి వీడియో కాల్ చేసింది. తన పుట్టినరోజు రాబోతోందని చెబుతూ, “నీకోసం నా దగ్గర బర్త్‌డే గిఫ్ట్ ఉంది” అని చెప్పి కెమెరా ఆన్‌లో ఉండగానే ఉరేసుకుంది. ఈ దృశ్యం చూసి దిగ్భ్రాంతికి గురైన స్నేహితురాలు వెంటనే హోటల్ సిబ్బందికి సమాచారం అందించగా, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న లంగర్‌హౌస్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే, ఇది ఆత్మహత్య కాదని, తమ కుమార్తెను హత్య చేశారని రేణుక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. రేణుకతో పాటు గది తీసుకున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్, రేణుక మొబైల్ ఫోన్‌ను పరిశీలిస్తున్నామని, పోస్టుమార్టం నివేదిక వస్తేనే మృతికి గల అసలు కారణాలు తెలుస్తాయని అధికారులు వెల్లడించారు.





## తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలర్ట్ 7రోజుల పాటు దంచికొట్టనున్న వర్షాలు

నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో రాబోయే వారం రోజుల పాటు వాతావరణం పూర్తిగా మారిపోనుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జులై 3 నుండి జులై 9 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు ఉమ్మడిగా వాతావరణ బులెటిన్‌ను విడుదల చేశాయి. రాబోయే 7 రోజుల పాటు రెండు రాష్ట్రాల్లోనూ ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని, కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని స్పష్టం చేశాయి.

**తెలంగాణ వాతావరణ సూచన (జులై 3 - 9):**

తెలంగాణ వ్యాప్తంగా జులై 9 వరకు విడతల వారీగా వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా రాష్ట్రంలోని ఉత్తర జిల్లాలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉండనుంది.

జులై 3 – 4: ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

జులై 4 – 5: ఉత్తర జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.

జులై 5 – 9: రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు నిరంతరాయంగా కురుస్తూనే ఉంటాయి.

**ఆంధ్రప్రదేశ్ వాతావరణ సూచన**

ఏపీలోని ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో రాబోయే 7 రోజుల పాటు వాతావరణంలో తీవ్ర మార్పులు ఉంటాయి. కోస్తాంధ్రాలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షంతో పాటు గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. అయితే, రాబోయే ఐదు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలలో ఎలాంటి పెద్ద మార్పులు ఉండబోవని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

**రైతులు, ప్రయాణికులకు హెచ్చరిక**

తీవ్రమైన ఉరుములు, మెరుపులు, ఈదురు గాలుల కారణంగా చేతికి వచ్చే దశలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. బలహీనంగా ఉన్న తాత్కాలిక నిర్మాణాలు, హోర్డింగులు కూలిపోయే అవకాశం ఉన్నందున ప్రయాణికులు, బహిరంగ ప్రదేశాల్లో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులు పొలం పనుల సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## వేసవి సెలవులు ముగిసినా.. తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**దేశం నలుమూలల నుంచి తిరుమలకు భారీగా తరలివస్తున్న భక్తులు**

**టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి 12 గంటల సమయం**

**నిన్న శ్రీవారిని దర్శించుకున్న 66,304 మంది భక్తులు**

కలియుగ వైకుంఠమైన తిరుమల గిరుల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు ముగిసినప్పటికీ... వీకెండ్స్ ప్రభావం, సాధారణ రోజుల్లో సైతం దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో శ్రీవారి క్షేత్రం జనసందోహంగా మారింది. ప్రస్తుతం టోకెన్లు లేని సామాన్య భక్తులకు స్వామివారి సర్వదర్శనం కలగడానికి దాదాపు 12 గంటల వరకు సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్టుమెంట్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూ లైన్ వెలుపల ఉన్న నారాయణగిరి షెడ్ల వరకు కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో మొత్తం 66,304 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 31,811 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నిన్న ఒక్కరోజే స్వామివారి హుండీ ఆదాయం రూ. 4.51 కోట్లు వచ్చినట్లు టీటీడీ పేర్కొంది. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్న చిన్నపిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు నిరంతరాయంగా పాలు, తాగునీరు, అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. టోకెన్లు లేకుండా నేరుగా తిరుమలకు వచ్చే భక్తులు ఈ వేచి ఉండే సమయాన్ని గమనించి, తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని టీటీడీ సూచించింది.

## రేవంత్ సంక్షేమం 2.0

పడేస్తున్నారు. నియోజకవర్గాల సంఖ్యను 119 నుంచి 182కి పెంచుతారనే కొత్త లీకులు మార్కెట్లోకి వదిలారు. దీంతో ఇప్పటివరకు టికెట్ దొరకక, పార్టీ ఆఫీసుల చుట్టూ తిరిగిన లీడర్ల ముఖాల్లో ఆశలు చిగురిస్తున్నాయి. “ఇంకొంచెం ఆగండి బాస్... కొత్త సీట్లు వస్తున్నాయి, మీకోసం ఓ సీటు రిజర్వ్ చేద్దాం” అనే డైలాగ్‌తో అసంతృప్త నేతలను మరో రెండేళ్లపాటు వెయిటింగ్ లిస్టులో కూర్చోబెట్టడానికి ఈ కొత్త స్క్రిప్ట్ బాగానే పనికొచ్చేలా ఉంది. మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ, వరంగల్ ఎయిర్‌పోర్ట్, మూసీ రివర్‌ఫ్రంట్... ఇలా వరుసపెట్టి భారీ ప్రాజెక్టుల ‘ఫస్ట్ లుక్’ పోస్టర్లను రిలీజ్ చేస్తున్నారు. గ్రాఫిక్స్, ఎలివేషన్లు చూసి జనాలు మురిసిపోతున్నారు కానీ థియేటర్ లో కూర్చున్న సామాన్య ప్రేక్షకుడు మాత్రం ఒకటే అడుగుతున్నాడు... “అయ్యా! టీజర్లు, పోస్టర్లు అదరగొట్టారు సరే... ఇంతకీ ప్రాజెక్టుల కంప్లీషన్ డేట్ ఎప్పుడో కాస్త చెబుతారా?” అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ఇటు సీఎంవోలో చూస్తే కొత్త సీఎస్, కొత్త సలహాదారులతో స్క్రిప్ట్ డాక్టరింగ్ జరుగుతోంది. “రిజల్ట్ ఓరియెంటెడ్ అప్రోచ్” లాంటి భారీ ఇంగ్లీష్ పదాలు వినిపిస్తుంటే... కింది స్థాయి అధికారులు మాత్రం “అసలు ఫైల్ ఎక్కడుంది బాస్?” అంటూ పాత ప్రశ్నకే సమాధానాలు వెతుక్కుంటున్నారు. మరోవైపు సంక్షేమం 2.0 వెర్షన్ కూడా రెడీ అవుతోంది. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లతో పాటు తులం బంగారం స్కీమ్... ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ఈ లిస్టుకు మరికొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ అయ్యేలా ఉన్నాయి. ఈ ట్విస్టులు చూసి రాజకీయ విశ్లేషకులు సైతం చిరునవ్వులు చిందిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రభుత్వం చెబుతున్న పాయింట్ ఒక్కటే “ఇంటర్వెల్ ముగిసింది.. అసలు పిక్చర్ ఇప్పుడే స్టార్ట్ అయింది.” అయితే, సీట్లలో కూర్చున్న పబ్లిక్ మాత్రం జేబులో ఖాళీ అయిన పాప్‌కార్న్ టబ్‌ను చూసుకుంటూ... “బాస్.. ఈసారైనా నిజంగానే సినిమా చూపిస్తారా? లేక మళ్లీ నెక్స్ట్ ఎలక్షన్ల వరకు ట్రైలర్లతోనే సరిపెడతారా?” అని గుసగుసలాడుకుంటున్నారు. చూడాలి మరి.. ఈ సెకండాఫ్ హిట్ అవుతుందో.. లేక యావరేజ్‌గా మిగిలిపోతుందో..

## పీక్స్‌కు చేరిన వార్

అంటున్నారు. ఇద్దరూ కలసి చర్చించాల్సి వస్తే తామే వేదికను ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. మరొకవైపు అసెంబ్లీ వేదికగా చర్చించాల్సిన సమస్యలను వీధుల్లో చర్చించడమేంటన్న ప్రశ్న ప్రజల నుంచి ఎదురవుతుంది. శాసనసభ సమావేశాల్లో ఇరు పార్టీల నేతలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవచ్చుని, కానీ దానికి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించడం సబబు కాదని హితవు పలుకుతున్నారు. మొత్తం మీద ఎన్నికలకు రెండున్నరేళ్ల ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య యుద్ధం వీధుల్లో మొదలయింది.

## కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు లేఖ రాస్తున్న..

రాష్ట్రమంతా ఉంది. నేను మాటకు కట్టుబడి ఉండే వ్యక్తిని. సిగ్గుతప్పిన మాటలు మాట్లాడుకుంటు నాకు పౌరుషం లేదని అంటున్నారు. హరీష్ రావు వస్తానని అన్నాడు కాబట్టే అమరవీరుల స్థూపం వద్దకు వస్తానని చెప్పాను. తెలంగాణ భవన్ కు రాలేదన్న వంక చూపించి విమర్శిస్తున్నారు. నేను అబద్దాలు చెప్పను.. నా ఆత్మగౌరవాన్ని ప్రశ్నించలేరు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి నేను గతంలో రాజీనామా చేశాను. ఉద్యోగానికి వెళ్లకుండా ఊరు వెళ్లి వ్యవసాయం చేసుకున్నాను. మీ లాగా అడ్డగోలుగా సంపాదించలేదు. అడ్డగోలు మాటలు మాట్లాడి ఆరోపణలు చేస్తే కబర్దార్. పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా, తన్నీరు పౌరుషమో చెప్పాలి. నేను తోకముడిచేవాన్నీ కాదు. నాకు పదవులు ముఖ్యం కాదు.. ఆత్మగౌరవం ముఖ్యం. నా సవాల్ కు కట్టుబడి ఉన్నా. మీ పౌరుషం, రోషం, పరమితి ఏమిటో దమ్ము ధైర్యం ఉంటే చెప్పాలి. కూట్లో రాయి తీయలేనోడు,ఏట్లో రాయి తీస్తా అన్నట్లుగా కేటీఆర్, హరీష్ రావు తీరు ఉంది.. ఎన్నికల ముందు అవుటర్ రింగ్ రోటడ్డు ను అమ్మి రైతు బంధు కింద 5,800 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు.

## పాపికొండల విహార యాత్రకు గ్రీన్ సిగ్నల్.. 20 రోజుల తర్వాత పునఃప్రారంభం

20 రోజుల విరామం తర్వాత తిరిగి ప్రారంభంకానున్న పాపికొండల యాత్ర

సాంకేతిక లోపంతో నిలిచిపోయిన విహార యాత్రకు అధికారుల గ్రీన్ సిగ్నల్

తనిఖీల అనంతరం 15 ప్రైవేట్, ఒక ఏపీటీడీసీ బోటుకు అనుమతి

శనివారం నుంచి గండి పోచమ్మ ఆలయం వద్ద నుంచి సేవలు పునఃప్రారంభం



పర్యాటకులకు, ప్రకృతి ప్రేమికులకు శుభవార్త. గోదావరి నదిలో రమణీయ దృశ్యాలకు నెలవైన పాపికొండల విహార యాత్రకు మార్గం సుగమమైంది. సాంకేతిక కారణాలతో సుమారు 20 రోజుల పాటు నిలిచిపోయిన బోటు సేవలను తిరిగి ప్రారంభించేందుకు అధికారులు అనుమతులు మంజూరు చేశారు. శనివారం (జులై 5) నుంచి ఈ సేవలు పునఃప్రారంభం కానున్నాయి. పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని గండి పోచమ్మ ఆలయం నుంచి 15 ప్రైవేట్ బోట్లు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)కు చెందిన ఒక బోటు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాయి. రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) స్వాతి, జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం భద్రతా ఏర్పాట్లను, బోట్ల స్థితిగతులను సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. గత నెల జూన్ 14న గండి పోచమ్మ ఆలయం నుంచి పాపికొండలకు వెళ్తున్న ఒక పర్యాటక బోటులో దేవీపట్నం పోలీస్ స్టేషన్ సమీపంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ ఘటనతో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే బోటు సేవలను తాత్కాలికంగా నిలిపివేసి, అన్ని బోట్లకు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం అన్ని బోట్లను పరిశీలించి, అనుమతులు మంజూరు చేశామని జలవనరుల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ భాస్కర్ ధ్రువీకరించారు. వర్షాకాలం నేపథ్యంలో పర్యాటకుల తాకిడి పెరుగుతుండటంతో, తాజా నిర్ణయంతో పర్యాటక రంగం తిరిగి ఊపందుకుంటుందని, తద్వారా స్థానిక ఉపాధికి భరోసా లభిస్తుందని భావిస్తున్నారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, కఠినమైన నిబంధనల నడుమ ఈ సేవలను కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు.



## ‘అమ్మ’ అధ్యక్షురాలిగా మళ్లీ శ్వేతా మేనన్.. తాత్కాలిక కమిటీకి ఎదురుదెబ్బ!

‘అమ్మ’ తాత్కాలిక కమిటీ నియామకంపై కోర్టు మధ్యంతర స్టే

అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ కమిటీని పునరుద్ధరించిన న్యాయస్థానం

రమేశ్ పిషారడి నేతృత్వంలోని కమిటీ ఏర్పాటు చెల్లదని తీర్పు

జూన్ 21న శ్వేతా మేనన్ కమిటీ రాజీనామాతో మొదలైన వివాదం

మలయాళ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (అమ్మ)లో నెలకొన్న నాయకత్వ వివాదంలో నటి, తొలి మహిళా అధ్యక్షురాలు శ్వేతా మేనన్‌కు భారీ ఊరట లభించింది. కొత్తగా ఏర్పడిన 9 మంది సభ్యుల తాత్కాలిక కమిటీ కార్యకలాపాలను నిలుపుదల చేస్తూ ఎర్నాకుళం కోర్టు శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు శ్వేతా మేనన్ నేతృత్వంలోని కార్యవర్గమే కొనసాగాలని స్పష్టం చేసింది. జూన్ 21న జరిగిన ‘అమ్మ’ వార్షిక సర్వసభ్య సమావేశంలో (ఏజీబీ) తీవ్ర వ్యతిరేకత, అంతర్గత విభేదాల మధ్య శ్వేతా మేనన్, ఆమె కార్యవర్గం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత, కొత్త ఎన్నికలు జరిగే వం ్కు వ్యవహారాలు చూసేందుకు నటుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే రమేశ్ పిషారడి నేతృత్వంలో తాత్కా లిక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో నటుడు, మాజీ ఎమ్మెల్యే కేబీ గణేశ్ కుమార్ కూడా సభ్యుడిగా ఉన్నారు. అయితే, ఈ తాత్కాలిక కమిటీ ఏర్పాటును సవాలు చేస్తూ శ్వేతా మేనన్ కోర్టును ఆశ్రయించారు. ‘అమ్మ’ నిబంధనల ప్రకారం, కొత్త కార్యవర్గం ఎన్నికయ్యే వరకు పాత కమిటీయే ఆపద్ధర్మ కమిటీగా కొనసాగాలని ఆమె వాదించారు. తమ రాజీనా మాలను బలవంతంగా ఆమోదింపజేసిన తీర్మానానికి మూడింట రెండొంతుల మెజారిటీ లేదని, కొందరు తమ స్వప్రయోజనాల కోసం ముందుగానే తీర్మానాన్ని సిద్ధం చేసి తీసుకొచ్చారని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కోర్టు తాజా ఉత్తర్వులతో శ్వేతా మేనన్ వర్గానికి తాత్కాలికంగా విజయం లభించినట్లయింది. గతంలో మోహన్‌లాల్ నేతృత్వంలోని కమిటీ రాజీనామా చేసినప్పటి పరిస్థితులను ఈ వివాదం గుర్తుచేస్తోంది. పాలన, ఆర్థిక పారదర్శకత వంటి అంశాలపై ‘అమ్మ’లో లోతైన విభేదాలు ఉన్నాయని ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. తదుపరి విచారణ జరిగే వరకు ఈ న్యాయపోరాటం కొనసాగే అవకాశం ఉంది.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు దర్పణం...

## ఎమ్మెల్యే సంక్షేమం, కృషియే ప్రతిబింబం

**బిఆర్ఎస్ ఎల్పి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన దాదాపు 7.50 లక్షల రూపాయల విలువ గల ఎల్వోసీ పత్రాలను పంపిణీ చేసిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు.**

కుత్బుల్లాపూర్ జులై 03(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు దర్పణంగా పేద ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ నిబద్ధత వారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయిస్తున్న ఎల్ఓసి నిధులు ప్రతిబింబిస్తున్నాయి. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్ధిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్



నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు డివిజన్లకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు ఐదుగురు లబ్దిదారులకు అందజేశారు.

**ఎల్వోసీ మంజూరు లబ్దిదారుల వివరాలు :-**

125 – గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఎన్. వెంకట్ రెడ్డి తండ్రి ఎన్. చంద్రారెడ్డి (రూ. 2,00,000/- లక్షలు)...

126- జగద్గిరిగుట్ట డివిజన్ మగదుమ్ నగర్ కు చెందిన ఎం. అనురాధ భర్త లక్ష్మణ్ (రూ. 2,00,000/- లక్షలు), కూరాల లిఖితాదేవి తండ్రి కె. రాంపండు (రూ. 50,000/-)....

130 – సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ కి చెందిన టీ. రామచంద్ర రావు తండ్రి టీ.సత్యనారాయణ (రూ. 2,00,000/- లక్షలు), సుభాష్ నగర్ కు చెందిన రఘునాథ్ సూర్య వంశీ తండ్రి రామారావు సూర్య వంశీ (రూ. 2,15,000/- లక్షలు) మంజూరు కాగా....

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగన్, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, విజయ్ రామ్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, అడ్వకేట్ కమలాకర్, అడప శేషు, ఎండి. ఆజమ్, ఇస్మాయిల్, మెట్ల శ్రీను, చంద్రశేఖర్ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, గౌస్, బాలస్వామి, ఖయూమ్ , విగ్నేశ్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ధర్మానికి చేయూత... దేవాలయ నిర్మాణానికి అండగా..

కుత్బుల్లాపూర్ జులై 03(వాయిస్ టుడే ): సూరారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్ శ్రీ శ్రీ శ్రీ దుర్గ భవాని ఆలయం నిర్మాణం కోసం బీఆర్ఎస్ పార్టీ సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తన వంతు సహాయంగా ?51,000లివిరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పుప్పాల భాస్కర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక సేవలోనూ ముందుండే నాయకత్వం అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ.



### వేములవాడ నియోజకవర్గంలో పర్యటించిన కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మాజీ శాసనసభ్యు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 03(వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలోని మేడిపల్లి, భీమారం మండలాల ముఖ్య నాయకుల సమావేశంతో పాటు సర్ కార్యక్రమంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని వల్లంపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజల్లో విస్తృత ప్రచారం, కార్యకర్తల సమన్వయం, రానున్న కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణపై నాయకులకు దిశానిర్దేశం చేస్తూ అవగాహన కల్పించారు. పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో మరింత చురుకుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం కార్యకర్తలకు అందుబాటులో ఉండే వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్రబిందువుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందన్న పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

### కుషాయిగూడ అభివృద్ధి పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



నాగారం, జూలై 3:-(వాయిస్ టుడే): కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధి, నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. కుషాయిగూడ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ కార్పోరేటర్ సోమవారం పరిశీలించారు. కుషాయిగూడ మార్కెట్‌కు పైకప్పు ఏర్పాటు మరియు పెయింటింగ్ పనుల కొరకు రూ. 52 లక్షలతో పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుషాయిగూడ గ్రామ ప్రజల తాగునీటి అవసరాల కోసం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని కూడా ఆమె పరిశీలించారు. ఈ ట్యాంకుకు రెండు కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నారు. ఒకటి భారీ విగ్రహ ఆంజనేయస్వామి గుడి అవసరాలకు, రెండవది కుషాయిగూడ గ్రామ ప్రజల అవసరాలకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడబోమని బొంతు శ్రీదేవి యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు పోచయ్య గౌడ్, ఎఎంసి డైరెక్టర్ నాగిళ్ళ బాల్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, రఘు గౌడ్, క్రాంతి, యాదగిరి, మైలారం బాల్ నరసింహ, రాములు, భాను నేత మార్కెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### డా. గోనా ఫిలిప్కు హెచ్ఎస్సీ యూనివర్సిటీ సర్టిఫికేట్ ప్రధానం

నాచారం (వాయిస్ టుడే): హోరేబు ప్రేయర్ హౌజ్ వ్యవస్థాపకులు రెవరెండ్ గోనా ఫిలిప్ హెచ్ఎస్సీ (హోలీ స్పిరిట్ క్రిస్టియన్ అసోసియేషన్) యూనివర్సిటీ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఫిలిప్ను బిషప్ గా అధికారింగా ప్రతిష్టించారు. యూనివర్సిటీ బోర్డు సభ్యులు ధృవీకరణ పత్రాన్ని ప్రధానం చేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి తైలాభిషేకంతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్సీటియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఆర్చ్ బిషప్ కె. భాస్కరెడ్డి, బిషప్ డా.ఆనంద్కుమార్, డా. ధన్రాజ్కోట, ఎన్సీసీ తెలంగాణ అధ్యక్షుడు డా. సంజయ్ ఆనంద్, డా. జోషువా, డా. విరాజీ పంత ఇస్రాయేల్. బిషప్ డా. జాన్ విక్టర్ శీలం తదితరులున్నారు.

# ఆరోగ్యానికి బెల్లం టీ... సమాజ సేవకు కొత్త దిశ

## నాచారంలో ఘనంగా ప్రారంభమైన "మన తెలంగాణ బెల్లం చాయ్"

నాచారం (వాయిస్ టుడే): ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో "మన తెలంగాణ బెల్లం చాయ్"ను నాచారంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వర్ణ హరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చౌలా హరిబాబు హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, "ప్రజలు చక్కెరకు బదులుగా బెల్లంతో తయారుచేసిన టీని అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే మా లక్ష్యం. 'మన తెలంగాణ బెల్లం చాయ్' ద్వారా వచ్చే లాభాలను పేద ప్రజల సంక్షేమం, అన్నదానం, విద్య, వైద్య సహాయం వంటి సేవా కార్యక్రమాలకు వినియోగిస్తాం" అని తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని స్థానికులు, వ్యాపారవేత్తలు, స్నేహితులు అభినందిస్తూ, బెల్లం టీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదల మల్లికార్జున్ గౌడ్, ప్రకాశ్ రెడ్డి, నూతనకంటి రాజు, జంగాం అశోక్, కల్వ యాదగిరి, రామ్‌చందర్, వాసు, శ్రీనివాస్, గడ్డ క్రాంతి, ఈ. రాజు, రవి, నర్సింగ్, సుదామల్ల మహేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.







### లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 03(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.

మహ్మద్ అజారుద్దీన్ – రూ.60,000/-, అనుగుల లావణ్య – రూ . 35000/-, బి. సబన్న -రూ. 60,000/-, ఆడారి లక్ష్మి – రూ. 25,000/-, ఎన్. విజయలక్ష్మి – రూ. 60,000/-, ఎన్. విజయలక్ష్మి – రూ. 15,000/-, నార్లకంటి తులసి రాణి – రూ. 31,000/-.

ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



### కూన శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు

కుత్బుల్లాపూర్ జులై 03(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ నూతన డివిజన్ అధ్యక్షులకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో చౌడా శ్రీనివాసరావు, సిహెచ్ బుచ్చిరెడ్డి, నాగిల్ల శ్రీనివాస్, రఘు రెడ్డి, చిలుక, సత్యం, శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి, ఉలిపి శ్యామ్, టిల్లు, శ్రీకాంత్, రాజిరెడ్డి, అంజి యాదవ్, వెంకటేష్, గోపాల్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.




### దోమ్మర పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ నందు ఘనంగా 'ఫ్రైడే - డ్రై డే' అవగాహన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ జూలై 03(వాయిస్ టుడే): డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ స్థానిక ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు, దుండిగల్ సర్కిల్ పరిధిలోని దమ్మార పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ నందు 'ఫ్రైడే – డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి, వాటిని సకాలంలో నిర్మూలించడమే ఈ 'ఫ్రైడే – డ్రై డే' కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కుండీలు, పాత టైర్లు, వాడలేని పాత్రలు మరియు నీటి ట్యాంకులలో నిల్వ ఉన్న నీటిని క్రమం తప్పకుండా తొలగించాలని, తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సిబ్బంది కాలనీలో చెత్తను సేకరించి, వ్యర్థాల నిర్వహణపై స్థానికులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ఎంటమాలజీ విభాగం వారు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, మరియు ఎంటమాలజీ సెక్షన్ నుండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన విక్టోరియా పార్లమెంటు సభ్యులు

నాగారం, జూలై 3:-(వాయిస్ టుడే): బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో ఆస్ట్రేలియా విక్టోరియా పార్లమెంట్ సభ్యులు గవర్నమెంట్ విప్ లీ టార్లమిస్ మరియు పార్లమెంట్ అడ్వైసర్ ఫిన్నీలు మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి ఆస్ట్రేలియా నుండి వచ్చిన పార్లమెంట్ సభ్యులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మ రెడ్డి, మెలబౌర్న్ సాయి టెంపుల్ ఫౌండర్ కనుల్లోకొండ అనిల్, గుర్రం శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని

## డీజీపీని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సివి ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామంతాపూర్ డివిజన్‌లో సుమారు లక్ష మంది జనాభా నివసిస్తున్నారని, ప్రస్తుతం ఈ ప్రాంతం ఉప్పల్ పోలీస్ స్టేషన్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉండటంతో సమర్థవంతమైన పోలీసింగ్ నిర్వహించడంలో ఇబ్బందులుఎదురవుతున్నాయని అలాగే హబ్సిగూడ పరిధిని రామంతపూర్ కి మార్చాలని వివరించారు. విస్తారమైన భౌగోళిక పరిధి, పెరుగుతున్న జనాభా, మాదకద్రవ్యాల కార్యకలాపాలు సంఘవ్యతిరేక శక్తుల నియంత్రణకు ప్రత్యేక పోలీస్ స్టేషన్ అవసరం ఉందని తెలిపారు. రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే నేర నియంత్రణ, నిఘా వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన కొత్త పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని డీజీపీని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.







## జీవో నెంబర్ 1ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

### అక్రమ ఫీజుల దోపిడి పై చర్యలు తీసుకోవాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు

నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ జీవో నెంబర్ 01 నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు ఆరోపించారు. అక్రమ ఫీజుల దోపిడి పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం లిబర్టీలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులతో కమిటీలను ఏర్పాటు చేయకుండా, పేరెంట్స్ సమావేశాలు నిర్వహించకుండా, ఫీజు వివరాలను పాఠశాల వద్ద ప్రదర్శించకపోవడం, వార్షిక ఆడిట్ నివేదికలు ఫీజు వివరాలను ప్రభుత్వానికి సమర్పించకుండా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. నిబంధనలను పాటించకుండా విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యా వ్యవస్థను కాపాడాలని డిమాండ్ చేశారు. అలానే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జావిద్ షరీఫ్, ఉమారాణి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తెరిచి ఉన్న మ్యాన్ హోళ్ళను మూసివేయాలి




నాగారం, జూలై 3:-(వాయిస్ టుడే): కీసర డివిజన్-1 కీసర గ్రామంలో తెరుచుకున్న మ్యాన్ హోల్ వల్ల వాహన దారులు, పిల్లల ప్రమాదాల అధికంగా ఉన్నాయని ఈ అవకాశాలపై తక్షణ చర్యలు కోరకు కీసర సర్కిల్-1కార్యాలయంలో స్థానికులు వినతిపత్రం అందజేసారు. కీసర డివిజన్-1 పరిధిలో కొన్ని ప్రాంతాలో మ్యాన్ హోల్ ఓపన్ గా తెరుచుకుని ఉన్నాయని. ముఖ్యంగా వర్షాకాలంలో ఇవి చిన్న పిల్లలు, వాహన దారులు, రాత్రి ప్రయాణించే వారు తీవ్ర ప్రమాదాలు కలిగిస్తాయని అన్నారు. ఈ సమస్య వల్ల జరగబోయే ప్రమాదాలను ముందే నివారించడానికి తక్షణగా పర్యవేక్షణ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే కీసర డివిజన్ 1 పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో మ్యాన్ హోల్ కవర్ల పర్యవేక్షణ కోసం నెలకు ఒక సారి తనిఖీలు నిర్వహించాలని కోరారు. ప్రజల జీవిత భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, కీసర గుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్, తుడుం ఆగమయ్య, ఎర్ర సాయిలు అధికారులను కోరడం జరిగింది.



## చీర్యాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

నాగారం, జూలై 3:-(వాయిస్ టుడే) : చీర్యాల భూత్ నెంబర్ 287లో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (సర్) లో ఇంటి ఇంటికి ఎమ్యూనరేషన్ ఫార్మ్ ఇచ్చే కార్యక్రమంలో సోమవారం భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చీర్యాల మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి, భరాస మండల నాయకులు, చీర్యాల మాజీ ఉపసర్పంచ్ బర్లపాటి రమేష్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రేగు జంగయ్య, జిపిఓ ఏర్పుల స్వప్న, విఆర్ఎ కోల రమేష్ యాదవ్, తునికి భాగ్య లక్ష్మీ, కోల అనురాధ, బోడ భాగ్యమ్మ, భారాస నాయకులు బర్లపాటి వెంకటేష్ మరియు దీూా బిఎల్ఏలతో కలసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాల తిరుమల రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఎ-2ల పాత్ర కీలకమని, రాజకీయ పార్టీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటర్ల జాబితా కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా పనిచేయాలని కోరారు."ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేద్దాం అని అన్నారు".




## "సర్"ను పరిశీలించిన మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్


నాగారం, జూలై 3:-(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ని మరియు కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలను సోమవారం కలిసిన 297 మరియు 298 డివిజన్ అధ్యక్షులు. తమను నియమించినందుకు ధన్యవాదాలు తెలిపిన నడికోప్పు నాగరాజు(చాప రాజు), రొయ్యపల్లి మల్లేష్ గౌడ్ లు, మా మీద నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో 297ఁ298 డివిజన్ నాయకులు ఉదండపురం సత్యనారాయణ, రామన్న రాఘవేందర్ గౌడ్, చీర్ల రమేష్, బాల్ రెడ్డి, రేగు రాజు, నడికోప్పు బాలమల్లేష్, ధాత్రిక లింగం, పానుగంటి మహేష్, హన్మంత్ రెడ్డి, యాదగిరి, సాటే నరేందర్, శ్రవణ్ కుమార్ గుప్తా, శ్రీకాంత్, రఘుపతి రెడ్డి, గౌడవెల్లి రవీందర్ గౌడ్, చంద్రయ్య గౌడ్, కౌడే మహేష్, లక్ష్మణ్ గౌడ్, నడికోప్పు రంజిత్, మరిగెల బాబు, తొంట యాదయ్య, పేగుడ శ్యామ్, పత్తి శంకర్, కటికే వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాకలో అయోధ్య శ్రీరామ పాదుకల దర్శనం

### భక్తులతో కిటకిటలాడిన ఆత్మీయ మహిళా మండలి ప్రాంగణం

నాచారం (వాయిస్ టుడే): అయోధ్య శ్రీరాముని పవిత్ర పాదుకలు, బాల అయోధ్య రాముడు, శ్రీరాముని ధనస్సు తార్నాకలోని ఆత్మీయ మహిళా మండలి ప్రాంగణానికి చేరుకోవడంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. చల్లా శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీరామ పాదుకలకు విశేష పూజలు, హారతులు నిర్వహించగా ఆలయ ప్రాంగణం భక్తిరసంతో మార్మోగింది. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు శ్రీరాముని ఆశీస్సులు పొందుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అయోధ్య నుంచి తీసుకొచ్చిన పవిత్ర పాదుకల దర్శనం కల్పించడం జీవితంలో అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చల్లా శ్రీనివాస శాస్త్రి, ఆత్మీయ మహిళా మండలి అధ్యక్షురాలు, కవయిత్రి డాక్టర్ లక్కరాజు నిర్మల, కొండపల్లి నరసింహారావు మాట్లాడుతూ, శ్రీరామ భక్తి, సనాతన ధర్మ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లో విస్తరింపజేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన భక్తులు, సేవా బృంద సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలి

### బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

నాచారం (వాయిస్ టుడే): హిందూ సంప్రదాయాన్ని పాటిస్తూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. శుక్రవారం ధమ్మాయి గూడలో పడగంటి నరసింహ చారి వనజ దంపతుల కూతురు లాస్య ఫంక్షన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుందారం గణేష్ చారి హాజరై లాస్యను ఆశీర్వదించి మాట్లాడుతూ భారతదేశంలో సనాతన ధర్మాన్ని తల్లిదండ్రులను గౌరవించే సంప్రదాయం ప్రపంచ వ్యాప్తంగా ఒక భారతదేశంలో మాత్రమే ఉందన్నారు. ఇలాంటి దేశంలో పుట్టడం అదృష్టంగా భావించాలని సూచించారు. మనిషిని సనాతన ధర్మం ప్రకారం ఆదరించి అభిమానించే గుణం కేవలం భారతీయులకు మాత్రమే ఉందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం దేశ హిందూ సంప్రదాయాన్ని ప్రపంచ స్థాయికి చాటి చెబుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పండగంటి ఓంకారా చారి, సువర్ణ, బ్రాహ్మణ చారి, నాగభూషణం చారి, బ్రహ్మచారి, వెంకన్న, కుందారం అనిల్ కుమార్, స్రవంతి, కుందారం జ్ఞానోదర, హారిక, కుందారం జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలను తొలగించకుండా పట్టాలు ఇవ్వండి

### జిల్లా డిఆర్‌కి వినతి



నాగారం, జూలై 3:-(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీల పిలుపు మేరకు నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా డి ఆర్ ఓ మాలతీకి ఇండ్ల పట్టాలు, ఇండ్ల స్థలాల తొలగింపు, కేటాయింపు లపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఎం శివన్నారాయణ, న్యూడెమోక్రసీ అనురాధ, మాస లైన్ ప్రవీణ్ లు మాట్లాడుతూ వామపక్షల ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలను సమీకరించి గుడిసెలు వెయ్యించడం జరిగిందని, ఆ గుడిసెలను నేడు తొలగించాలని ప్రభుత్వం భావిస్తే పేద ప్రజలకు నష్టం కలుగుతుందని కావున వారికి పట్టాలు ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అదే విధంగా డబల్ బెదురూమ్ కేటాయింపులో ఎల్ 2 పేరిట చూపిన సమాచారం నేడు వాహనాలు లేకున్నా వాహనాలు ఉన్నటు చూపి వారిని అనర్హులుగా చెయ్యడం అన్యాయమని వెంటనే అలాంటి వారికోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆరఎస్ హయాంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రజలకు లక్షలాది రూపాయలకు అమ్మి భూముల జోలికి పోకుండా పేద ప్రజలు వేసుకున్న గుడిసేలా దగ్గరికి వెళ్లడం అన్యాయమని కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాదారులను రక్షించినట్టేనని కావున ప్రభుత్వం కబ్జాదారుల వైపా లేక పేద ప్రజల వైపా తేల్చుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలను సమీకరించీ మరో భూపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, దర్మేంద్ర, రచ్చకిషన్, సత్యప్రసాద్, నిమ్మల నర్సింహులు, సిపిఎం నాయకులు నరేష్, న్యూడెమోక్రసీ నాయకులు శివబాబు, శ్యామ్, జయసుధ, సురేష్, ఫాతిమా, మాస్ లైన్ నాయకులు లక్ష్మీభాయ్, కనకమ్మ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువుల అభివృద్ధి పనులకు నిధులు పెంచండి

### కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి

### వేం నరేందర్ రెడ్డి ని కోరిన వజ్రేష్ యాదవ్, మైనంపల్లి, పరమేశ్వర్ రెడ్డిలి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువుల అభివృద్ధి పనులకు నిధులు పెంచాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మల్కాజిగిరి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మైనంపల్లి హనుమంతరావు, మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. ఇప్పటికే కేటాయించిన అరకొర నిధులతో ఈ రెండు చెరువులలో అభివృద్ధి, సుందరీకరణ పనులకు సరిపోవన్నారు.రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని శుక్రవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మల్కాజిగిరి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మైనంపల్లి హనుమంతరావు, మందుముల పరమేశ్వర్ రెడ్డి కలిశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి, సుందరీకరణ పనులకు సుమారు రూ.100 కోట్లకు పైగా నిధులను కేటాయించడంతో పనులు ప్రారంభం అయినట్టుగా చెప్పారు. కానీ, రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువులకు అన్ని రకాల సౌకర్యాలు చేపట్టేలా సరిపడా నిధుల కేటాయింపు జరుగలేదన్నారు. వెంటనే సరిపడా నిధుల కేటాయింపుతో పాటు సకాలంలో పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వేం నరేందర్ రెడ్డి గారిని కోరారు.దీనిపై వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు సంబంధిత అధికారులతో నూ అప్పటికప్పుడే మాట్లాడటం జరిగిందన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు: మురారి స్మితా కోటేష్ గౌడ్



నాచారం (వాయిస్ టుడే):ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పలు చోట్ల జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా బిఎల్టే అఖిల తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బిఎల్ఎలకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ఐర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ )పై భువనగిరి మండల బిఎల్ఏలతో సమీక్ష

**:- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):- భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారంరోజు భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు, మండల కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జూన్ 25 నుంచి జూలై 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి బి ఎల్ ఏ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జూలై 30న విడుదల కానున్న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్‌లో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ప్రస్తుతం బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు) ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, ఇతర వివరాల సవరణలో ప్రజలకు సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు లేదా లోపాలు గుర్తిస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని తెలిపారు. ప్రతి బూత్‌లో కాంగ్రెస్ నాయకులు, బూత్ కమిటీలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ఒక్క అర్హుడి ఓటు కూడా కోల్పోకుండా ప్రతి బి ఎల్ ఏ అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లో నెలకొన్న పరిస్థితులు తెలంగాణలో పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల ఓటు హక్కు పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి రాజీ పడదని, ప్రతి అర్హుడి ఓటును కాపాడేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చుక్క స్వామి, బ్లాక్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ ఎడ్ల సతిరెడ్డి, కునూరు సర్పంచ్ శివానంద్, హన్మాపురం కృష్ణ, ఎడ్ల శ్రీనివాస్, విఠల్ వెంకటేష్, చిన్నం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు, బి ఎల్ ఏ లు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రైతులకు సబ్సిడీపై పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రైతులపై సాగు భారం తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ సూచించిన నాణ్యమైన విత్తనాలనే వినియోగించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, సాగునీటి సౌకర్యాలు, వ్యవసాయ సలహాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సబ్సిడీపై పత్తి విత్తనాలు పొందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగే వరకు సర్వే చెయ్యనివ్వమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం ముందు తెల్చి చెప్పిన రాయగిరి రైతులు

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):- బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆర్డీవో సమక్షంలో రాయగిరి ట్రిబుల్ ఆర్ రైతులు తమ యొక్క వినతులను వినిపించడం జరిగింది. రాయగిరి రైతులు గతంలో ఐదు సార్లు ప్రభుత్వానికి అభివృద్ధి కార్యక్రమంలో భూములు ఇవ్వడం జరిగింది. కావున ఈసారి ట్రిబుల్ ఆర్ రోడ్డుకు తీసుకునే భూములకి గజాల కింద విలువలను కట్టించి తీసుకోగలరని ఎమ్మెల్యే కి ఆర్డిఓ కి తెలియపరచడం జరిగింది. ఎమ్మెల్యే కూడా ఆర్డీవో ని కలెక్టర్ ని రిక్వెస్ట్ చేసి రైతులు చాలాసార్లు భూములు కోల్పోయినరని, రాయగిరి భూములు మార్కెట్ విలువలలో చాలా పెద్ద మొత్తంలో ఉన్నాయి. కావున కొద్దిగా ఆలోచించి గజాలలో వచ్చే విధంగా ఏర్పాటు చేయగలరని వారికి కోరనైనది. అదే విధంగా రైతులు ఎమ్మెల్యే సమక్షంలో ఆర్డీవో సమక్షంలో రైతులకు నష్టపరిహారము తెలియపరిచిన తర్వాతనే సర్వేకు రావాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ట్రిబుల్ ఆర్ ఉద్యమకారులు భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,పల్లెర్ల యాదగిరి గడ్డమీద మల్లేష్ అవిషేటి పాండు బల్ల శివశంకర్ కోటాల ఈశ్వరయ్య టేల్జేరి ఐలయ్య సాధనమైన సురేష్ ముద్దం స్వామి పాల్గొన్నారు.

## చిన్న కందుకూరు స్టేజ్ వద్ద నూతన బస్టాండ్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు స్టేజ్ వద్ద నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ బస్టాండ్‌ను దివంగత గుంటుకు యశోధమ్మ -- యాదగిరి రెడ్డి జ్ఞాపకార్థం జనగాం ఉపేందర్ రెడ్డి స్వంత నిధులతో నిర్మించి సమాజానికి అందించడం అభినందనీయమని బీర్ల అయిలయ్య కొనియాడారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణికులు ఎండ, వర్షాలకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బస్టాండ్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

అలాగే దాతృత్వంతో ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాన్ని అందించిన జనగాం ఉపేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. దివంగత యశోధమ్మ -- యాదగిరి రెడ్డి గార్ల స్మృతిని చిరస్థాయిగా నిలిపే విధంగా నిర్మించిన ఈ బస్టాండ్ గ్రామ ప్రజలకు ఎన్నో సంవత్సరాల పాటు సేవలందిస్తుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆస్తులను, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నిర్మించిన వసతులను సంరక్షించుకోవాలని, పరిశుభ్రంగా ఉంచాలని బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, దాత కుటుంబ సభ్యులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొరటికల్ గ్రామం నుండి ఉప్పల్ వరకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

**ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**స్వయంగా ఆర్టిసి బస్సును నడుపుతూ బస్ సర్వీస్ ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కొరటికల్ గ్రామంలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళల చిరకాల కోరిక మేరకు కొరటికల్ గ్రామం నుండి ఉప్పల్ వరకు ఈ నూతన బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వయంగా బీర్ల ఐలయ్య బస్సు నడుపుతూ బస్సు సర్వీస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కొరటికల్ నుండి ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ బస్సు సర్వీసు ద్వారా ప్రతిరోజూ ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు ఎంతో ప్రయోజనం పొందుతారని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్న ఆయన, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారి సహకారంతో ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన గ్రామీణ రహదారులపై కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించడం, ఇప్పటికే ఉన్న సర్వీసులను బలోపేతం చేయడం ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.

గతంలో నష్టాల్లో ఉన్న తెలంగాణ ఆర్టీసీని ప్రజా పాలన ప్రభుత్వం సమర్థవంతమైన నిర్ణయాలతో క్రమంగా లాభాల బాట పట్టించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయడం ద్వారా లక్షలాది మంది మహిళలకు ఆర్థిక భారం తగ్గిందని, ఇది ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంబేద్కర్ భవన ప్రారంభోత్సవంలో అధికారుల నిర్లక్ష్యం.. దళిత సంఘాల ఆగ్రహం

**కలెక్టర్ మూడుసార్లు వస్తానని చెప్పి రాకపోవడంపై తీవ్ర నిరసన**

**భవనాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ డిమాండ్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):- యాదాద్రి - భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్మించిన నూతన అంబేద్కర్ భవనం ప్రారంభోత్సవం అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర జాప్యానికి గురవుతోందని దళిత సంఘాల నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా దళిత సమాజం ఎదురుచూస్తున్న ఈ భవనం ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ భవనం అనేది కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాకుండా సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలకు ప్రతీక అని వారు అన్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు భవన నిర్మాణాన్ని వేగవంతం చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి, భవనాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గతంలో మూడుసార్లు అంబేద్కర్ భవనాన్ని పరిశీలించేందుకు వస్తానని హామీ ఇచ్చి కూడా రాకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దళిత నాయకులు నాగారం అంజయ్య, బర్రె సుదర్శన్, బండారు రవివర్ధన్, ఇటుకల దేవేందర్ మాదిగ, సురుపంగా శివలింగం, నల్ల కృష్ణ, దుబ్బ రామకృష్ణ మాదిగ, అందే సాయి, కనుకుంట్ల రమేష్ కోటి, బుచ్చల స్వామి, మంచాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా 50 పడకల ఆధునిక ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య తెలిపారు. శుక్రవారం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, రోగులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలేరు పట్టణం గుండా జాతీయ రహదారి (నేషనల్ హైవే) వెళ్లడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సేవలు వెంటనే అందించేందుకు ఆసుపత్రిలో అవసరమైన అన్ని ఆధునిక సౌకర్యాలను కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్స్‌రే, స్కానింగ్ యంత్రాలతో పాటు ఇతర అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా అవసరమైన పోస్టులను భర్తీ చేయించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన చికిత్స అందే విధంగా అన్ని విభాగాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా కొనసాగుతున్న డయాలసిస్ సెంటర్‌కు మరో 10 పడకలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. దీంతో కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మరింత సౌకర్యవంతంగా, వేగంగా చికిత్స అందించే అవకాశం కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం నగర స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీసభ్యులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## హైకోర్టు రక్షణ ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ సర్వే నంబర్లు 849, 850లో అక్రమ కూల్చివేతలు భూయజమానుల ఆరోపణ

హైదరాబాద్, జూలై 3: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 849, 850లకు చెందిన భూముల విషయంలో తెలంగాణ హైకోర్టు రక్షణ ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ అధికారులు అక్రమంగా కూల్చివేతలు చేపట్టి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని భూయజమానులు ఆరోపించారు. హైదరాబాద్‌లోని రెడ్ హిల్స్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో భూయజమానులు ఎం.ఎల్. అగర్వాల్ మరియు సీఐ ప్రింట్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు మాట్లాడుతూ, అగర్వాల్ కుటుంబం ఈ పట్టా భూములను 1964లో చట్టబద్ధంగా కొనుగోలు చేసిందని తెలిపారు. అప్పటి నుంచి ఆరు దశాబ్దాలకు పైగా ఎలాంటి వివాదాలు లేకుండా భూమిని స్వాధీనంలో ఉంచుకుని అనుభవిస్తున్నామని పేర్కొన్నారు.

అయితే 2021లో రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) అధికారులు ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ తమ ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను కూల్చివేశారని ఆరోపించారు. ఈ చర్యలను సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, తమకు రక్షణ కల్పిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అయినప్పటికీ ఇటీవల మరోసారి అధికారులు భూమిలోకి ప్రవేశించి కూల్చివేతలు చేపట్టడంతో పాటు రోడ్డు నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారని భూయజమానులు ఆరోపించారు. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ చేపడుతున్న ఈ చర్యలు న్యాయవ్యవస్థను ధిక్కరించినట్లేనని వారు అన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన లభించలేదని పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయడంతో పాటు తమ భూమిలో జరుగుతున్న కూల్చివేతలు, రోడ్డు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ ఆస్తి హక్కులను పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు సంబంధిత శాఖలను భూయజమానులు కోరారు.ం



## ముస్లిం సోదరులకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించిన అధ్యక్షుడు అబ్దుల్ మాజిద్

జూబ్లీహిల్స్ జులై 3 (వాయిస్ టుడే ): శ్రీనగర్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇమామ్‌గూడా .. మస్జీదే హుస్సేని ముందు శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఎస్ఐఆర్ (SIR) ఫారమ్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ మాజిద్ మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అలాగే, జూలై 5 (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎల్లారెడ్డిగూడాలోని జామా మసీద్-ఎ-హుస్సేని వద్ద ఎస్ఐఆర్ ఫారమ్ ఫిల్లింగ్ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ మాజిద్‌తో పాటు సయ్యద్ జావీద్, అహ్మద్, సయ్యద్ తహర్, యాసీన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధి గణపతిని దర్శించుకున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో నేడు సంకష్టహర చతుర్దశి రోజున వేలాది మంది భక్తులకు దర్శనం ఇచ్చిన సిద్ధి గణపతి తెలంగాణ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్ ప్రత్యేక పూజలు పాల్గొని శ్రీ సిద్ధి గణపతినీ దర్శించుకున్నారు అనంతరం ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, కౌన్సిలర్ లతా వెంకటేష్, వడ్డే రాజు, పాండు,మరియు బిఆర్ఎస్ నాయకులు పలుకుతూ శాలువాలతో సన్మానించారు అనంతరం సిద్ధి గణపతి దర్శించుకున్నారు, అనంతరం మాట్లాడుతూ రుద్రారం గ్రామంలో శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి స్వయంభుగా వెలసి కోరిన కోరికలు నెరవేర్చుడానికి కొంగుబంగారంగా ప్రతి భక్తులకు దర్శమిస్తున్నాడు, చుట్టుపక్క రాష్ట్రాల నుండి గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు, ఆలయ ఈవో లావణ్య మరియు ఆలయ అర్చకులు సిబ్బంది పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రతిరోజు నిత్యా అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్,ఇస్నాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు లత వెంకటేష్, బి పాండు, రాజు సంధ్య నవీన్ రెడ్డి, పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్,మీరాజ్ ఖాన్,మన్నె రాజు, శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు,షఫీ బాబా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో పికిల్ బాల్ కోర్టులు ప్రారంభం

**కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించి, సరదాగా మ్యాచ్ ఆడిన ప్రోవీసీ**



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, క్రీడలు, శారీరక దారుఢ్యం (ఫిట్ నెస్), విద్యార్థుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ, శుక్రవారం నాడు కొత్తగా అభివృద్ధి చేసిన రెండు పికిల్ బాల్ కోర్టులతో పాటు పలు ఇతర ఇండోర్ వినోద సౌకర్యాలను ప్రారంభించింది. విశ్వవిద్యాలయంలో ఇప్పటికే ఉన్న ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు విస్తరణగా అభివృద్ధి చేసిన ఈ కొత్త పికిల్ బాల్ కోర్టులను హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, ప్రొఫెసర్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఇతర ప్రముఖులతో కలిసి ఒక స్నేహపూర్వక ప్రారంభ మ్యాచ్ ఆడారు. అద్భుతమైన క్రీడా విజయానికి గుర్తింపుగా, పికిల్ బాల్ కోర్టు రిబ్బను కత్తిరించి, కోర్టులను ప్రారంభించవలసిందిగా జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలలో బంగారు పతకం గెలుపొందిన ఆర్కిటెక్చర్ విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్లను ప్రోవీసీ ఆహ్వానించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా, డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి, వివిధ క్రీడా విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కోచ్ లతో కలిసి సాంప్రదాయ పూజ నిర్వహించారు. అదే సందర్భంగా, ప్రొఫెసర్ రావు ఎయిర్ హాకీ, టేబుల్ సాకర్ (ఫూస్ బాల్), స్నూకర్/ఎయిర్ బాల్ పూల్, లూడో, వైకుంఠపాళి (స్నేక్ అండ్ లాడర్), ఇతర ఇండోర్ ఆటలతో సహా అనేక కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించారు. ఇవి విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి మించి వినోదం, విశ్రాంతి కోసం అదనపు అవకాశాలను అందిస్తాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు మాట్లాడుతూ, ఈ కొత్త సౌకర్యాలు కేవలం విద్యా నైపుణ్యాన్నే కాకుండా విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉత్సాహభరితమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించడంపై గీతం నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, కోచ్ లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ప్రాంగణ జీవితాన్ని సుసంపన్నం చేయడానికి, సంపూర్ణ అభ్యాస అనుభవాన్ని అందించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను ప్రశంసిస్తూ, విద్యార్థులు ఈ కొత్త క్రీడా, వినోద సౌకర్యాల ఏర్పాటును ఉత్సాహంగా స్వాగతించారు.


## వివేకానంద బోధనలే విద్యార్థుల విజయానికి శాశ్వత మార్గదర్శి

### బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ లయన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు



హనుమకొండ, జులై 3: జూలై-4 స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ లయన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు స్వామి వివేకానందకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆలోచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమైన జీవన సందేశాలని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆయన బోధనలను ఆచరణలో పెడితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. నేటి విద్య కేవలం మార్కులకే పరిమితం కాకుండా, విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసి సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రతి విద్యార్థి పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమను అలవర్చుకోవాలని సూచించారు. “లేవండి... మేల్కొనండి... లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకండి” అనే స్వామి వివేకానంద సందేశాన్ని ప్రతి విద్యార్థి జీవిత మంత్రంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు.

వైఫల్యాలను చూసి వెనుకడుగు వేయకుండా, వాటినే విజయానికి మెట్లుగా మార్చుకునే ఆత్మవిశ్వాసం యువతలో ఉండాలని ఆకాంక్షించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత, దేశభక్తి వంటి సద్గుణాలను పెంపొందించుకోవాలని సూచించారు. “బలమే జీవితం... బలహీనతే మరణం” అనే స్వామి వివేకానంద సందేశం యువతలో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, సేవాభావం, సామాజిక బాధ్యతలను అలవర్చుకున్న విద్యార్థులే భవిష్యత్ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. వివేకానంద ఆశయాలను ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే విద్యకు నిజమైన సార్థకత చేకూరుతుందని, విలువలతో కూడిన యువతే వికసిత భారత నిర్మాణానికి బలమైన పునాది అవుతుందని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ లయన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు అన్నారు.




## ముత్తంగి సమగ్ర అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రెండు కోట్ల 37 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

(వాయిస్ టుడే న్యూస్): ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని.. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రెండు కోట్ల 37 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, అంతర్గత మురుగు నీటి కాలువలు, బోర్ వెల్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుధ్య సౌకర్యాలు, రక్షిత మంచినీటి వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముత్తంగి డివిజన్ ను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనుల కోసం దశలవారీగా నిధులు కేటాయిస్తూ నిర్దేశిత గడువుగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, మేరాజ్ ఖాన్, సందీప్, ఆబీద్, రామకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గాయత్రీ నగర్ వార్డులో పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్

కూకట్ పల్లి : జులై 4(వాయిస్ టుడే): కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని గాయత్రీ నగర్ వార్డు (నం. 254)లో శుక్రవారం న కేపీజెడ్ జోనల్ కమిషనర్ విస్తృతంగా పర్యటించి పారిశుధ్యం, చెత్త తొలగింపు, వర్షపు నీటి కాలువ నిర్మాణ ప్రతిపాదనలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. మొదటగా గాయత్రీ నగర్ నాలా పాయింట్ వద్ద స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్న చెత్త కుప్ప (జీవీపీ ) ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ చెత్తను పారవేయకుండా నిరోధించేందుకు ఏర్పాటు చేసిన హెచ్చరిక ఫ్లెక్స్ బ్యానర్లు, అలాగే నిఘా కోసం ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాను పరిశీలించి, ప్రజల్లో పారిశుధ్యంపై మరింత అవగాహన కల్పించేందుకు చర్యలు కొనసాగించాలని అధికారులకు సూచించారు. అనంతరం 100 అడుగుల రోడ్డులోని కల్వర్టు వద్ద ఉన్న చెత్త కుప్పను పరిశీలించారు. ఈ చెత్త కారణంగా అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడటమే కాకుండా, కచ్చా నాలా ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని, అలాగే సున్నం చెరువు సౌందర్యీకరణ పనులపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే స్టాండింగ్ కమిటీ ద్వారా ?299.00 లక్షల వ్యయంతో ఆమోదించబడిన వర్షపు నీటి కాలువ (స్టోరం వాటర్ డ్రైన్) నిర్మాణ ప్రతిపాదనను కూడా పరిశీలించారు. ఈ పనుల ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా సమర్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా గాయత్రీ నగర్ వార్డులో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, చెత్త కుప్పలను శాశ్వతంగా నిర్మూలించడం, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను నివారించే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు.




## 16వ వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు

**పాల్గొన్న స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని, కమిషనర్ రాజయ్య, ఇతర కౌన్సిలర్‌లు**

మక్తల్ జులై 3 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదివే విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఈరోజు మంత్రి వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ రాజయ్య, ఇతర అధికారులు సిబ్బందితో కలిసి పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించినట్లు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. ఐదవ వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్, మరో కౌన్సిలర్ నరసింహతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం సంబంధించిన పనులు పూర్తి చేసినట్లు వివరించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా మంత్రి వాకటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని, వాటిని పరిష్కరిస్తూ వచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలం, కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, గుంతలి శివ కుమార్, పాఠశాల సిబ్బంది ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
VOICE OF PRAJALU
ప్రజల గొంతుక - నిజం కోసం..



# బీఆర్ఎస్ అక్రమాలపై బాంబు పేల్చిన కుడా చైర్మన్ ఇనగాల

**తడిబట్టలతో భద్రకాళి ఆలయానికి చేరుకున్న ఇనగాల**

**రూ.150 కోట్ల కుడా భూమి కబ్జా నుంచి 59 జీఓ భూదందాల వరకు అన్నీ బయటపెడతాం..**

**వినయ్ భాస్కర్‌ను వెంటబెట్టుకుని రమ్మంటే ఎందుకు తీసుకురాలేదు?**

**మాజీ చైర్మన్ మర్రి, మాజీ ఎమ్మెల్యే దాస్యం లపై విచారణకు ఆదేశాలు**




హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) భూముల వేలంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి భద్రకాళి అమ్మవారి సాక్షిగా ఘాటైన కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం భద్రకాళి అమ్మవారిని తడిబట్టలతో దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన ఇగాల బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూదందాలు, అక్రమాలు, అవినీతి వ్యవహారాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**బాలసముద్రంలో రూ.150 కోట్ల కుడా భూమి కబ్జా.. టెండర్లపై విజిలెన్స్ విచారణ..**

బీఆర్ఎస్ నాయకులు బాలసముద్రంలోని రూ.150 కోట్ల విలువైన కుడా భూమిని కబ్జా చేసి అక్కడ పార్టీ కార్యాలయాన్ని నిర్మించారని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ భూములను స్వాహా చేసిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులదేనని మండిపడ్డారు. మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌ను వెంటబెట్టుకుని రావాలని సవాల్ విసిరినా ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. నిజాయితీ ఉంటే ఆయనను పక్కన పెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. కాళోజీ కళాక్షేత్రం టెండర్లలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ దీనిపై ఇప్పటికే విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెడుతున్నామని స్పష్టం చేశారు. భద్రకాళి బండ్ పనులను సుచిర్ ఇండియా సంస్థకు ఏ విధంగా అప్పగించారనే అంశంపై కూడా పూర్తి స్థాయి విచారణ జరుగుతోందన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టులు కట్టబెట్టిన వారి అసలు ముఖాలు త్వరలో బయటపడతాయని హెచ్చరించారు. 59 జీఓను దుర్వినియోగం చేస్తూ బినామీల పేర్లతో ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్న వ్యవహారంపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అక్రమం వెలుగులోకి వస్తుందని స్పష్టం చేశారు. గతంలో అమ్ముడుపోని ప్లాట్లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి సరైన మార్కెటింగ్ చేసి పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించామని తెలిపారు. కుడా సంస్థకు భారీ ఆదాయం సమకూరిందని పేర్కొంటూ,బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడైనా ఇలాంటి ఓపెన్ ఆక్షన్ నిర్వహించే ధైర్యం చేశారా అని ప్రశ్నించారు. ఆర్టీసీ ట్రేడింగ్ సెంటర్,స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల లీజుల వెనుక జరిగిన ఆర్థిక లావాదేవీలపై సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు. గత పాలనలో ప్రజా ఆస్తులను ఎలా వినియోగించారో ప్రజలకు వివరించాలని కోరారు.

**"అక్రమాలన్నీ బయటపెడతాం.. చట్టపరమైన చర్యలు తప్పవు"..**

రాజకీయ ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, గత పదేళ్లలో జరిగిన ప్రతి అక్రమంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హెచ్చరించారు. భద్రకాళి అమ్మవారి సాక్షిగా ప్రతి అక్రమార్కుడి పాచికలు త్వరలోనే కదులుతాయని స్పష్టం చేశారు.



## వరంగల్ మెత్రాసన నూతన పీఠ కాపరికి ఎమ్మెల్యే నాయిని శుభాకాంక్షలు

**పీఠాధిపత్య అభిషేక మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు**

కాజీపేట,వాయిస్ టుడే: వరంగల్ మెత్రాసన నియమిత పీఠ కాపరి దుర్గంపుడి విజయపాల్ పీఠాధిపత్య అభిషేక మహోత్సవానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు,డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పీఠ కాపరి దుర్గంపుడి విజయపాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పీఠాధిపత్యంలో వరంగల్ మెత్రాసనం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి సమాజానికి శాంతి,సామరస్యం,మానవతా విలువలను చాటిచెప్పేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు,ప్రజాప్రతినిధులు,క్రైస్తవ మత విశ్వాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.



## 12వ సారి రక్తదానం

జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఓ పేషెంట్ కు శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం కావడం వారి కుటుంబ సభ్యులు రాయికల్ పట్టణానికి చెందిన సామాజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్ సంప్రదించగా ఆయన కరీంనగర్ వెళ్లి అపోలో ఆసుపత్రి లో పేషెంట్ కు రక్తదానం చేశారు అవసరం అయినప్పుడు రక్తదానం చేస్తు పేషెంట్ ల ప్రాణాలు కాపాడుతున్న జగదీశ్వర్‌ను ఆయనను పలువురు ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా!...



కోదాడ/నడిగూడెం, జూలై 03(వాయిస్ టుడే). మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నడిగూడెశీ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మొక్క బిక్షపతి అన్నారు. నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మొక్క బిక్షపతిని ఎన్నిక చేస్తూ తెలంగాణ పిసిసి అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు మండల పార్టీ అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.2028 వచ్చే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తానని పార్టీలో అందరినీ సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడుకి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వేములవాడ రూరల్ బిఆర్ఎస్‌కు షాక్

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్**

వేములవాడ,జూలై 03 (వాయిస్ టుడే): వేములవాడ రూరల్ మండలం తురుకాష్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే హుస్సేన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ మోదీన్, పలువురు గ్రామస్తులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు..గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# అభివృద్ధే మా లక్ష్యం.. ప్రజల అవసరాలే మా ప్రాధాన్యం

**పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ప్రతి డివిజన్‌కు రూ.10 కోట్లకు పైగా నిధుల కేటాయింపు..**

**రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో సమాన అభివృద్ధి..**

కాజీపేట,వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాల ఆధారంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రహమత్‌నగర్‌లోని మసీదు ఆవరణలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే నాయిని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏబీసీ కేటగిరీ విధానంలో అత్యవసర అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

**ప్రతి డివిజన్‌కు రూ.10 కోట్లకు పైగా నిధులు..**

గత మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌కు సుమారు రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లకు కనీసం రూ.50 లక్షల నిధులు కూడా అందలేదని..ప్రస్తుతం మాత్రం వివక్ష లేకుండా అన్ని డివిజన్లలో సమాన అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్ నుంచి సోమిడి వరకు ప్రధాన రహదారి అభివృద్ధి,అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటు,ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను విస్తృతంగా చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లో కూడా రోడ్లు,డ్రైనేజీ పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రహ్మత్‌నగర్ మసీదు పరిసర ప్రాంత అభివృద్ధి,మసీదు వద్ద రహదారి నిర్మాణం వంటి పనులను పూర్తి చేయడం తనకు సంతృప్తినిచ్చిందన్నారు.



**ప్రజల అభివృద్ధే మా ధ్యేయం..**

కమిషన్లు లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల అభివృద్ధే తమ ధ్యేయమని,చేసిన పనిని ప్రజలు గుర్తించి అభినందించడమే తమకు అతిపెద్ద బహుమతిగా భావిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తూ ఇదే అంకితభావంతో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ విజయ శ్రీ రజాలీ, స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు,ముస్లిం మత పెద్దలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య అందించడానికే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్: జులై, 03 ( వాయిస్ టుడే ప్రతినిధి) : గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు నాణ్యమైన ప్రపంచ స్థాయి ఇంగ్లీష్ బోర్డింగ్ విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో రూ 250 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ హుజుర్నగర్ నియోజకవర్గంలోని కొన్ని వేల మంది గ్రామీణ స్థాయి పిల్లలకు ప్రపంచ స్థాయి ఇంగ్లీష్ స్టాండర్డ్ బోర్డింగ్ హాస్టల్ సదుపాయంతో విద్యను అందించడానికి రూ. 250 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 2,500 మందివిద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవడానికి అన్ని వసతులు ఈ స్కూల్ లో ఏర్పాటు చేయడం జరిగినదని గుత్తందారులు, ఇంజనీర్లు నిరంతరం పనులు చేస్తున్నారని, అట్టి పనులు పరిశీలించడానికి ఇక్కడికి వచ్చానని వచ్చే సంవత్సరం 2027 నాటికి పనులు పూర్తయి, 2027 అకాడమిక్ సంవత్సరంలో క్లాసులు ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో హుజుర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఇంచార్జ్ తాసిల్దార్ స్రవంతి, ఆర్ అండ్ బి ఎస్సి సీతారామయ్య, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి

**పారిశుధ్య లోపాల వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

కాజీపేట,వాయిస్ టుడే: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ,వ్యక్తిగత పరిశుభ్రత,పాఠశాల పరిసరాల పరిశుభ్రత అలవర్చేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్య లోపాల వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు,భోజనశాల,తాగునీటి సౌకర్యాలు,తరగతి గదులు,వసతి గృహాలు,మరుగుదొడ్లు,పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్న తీరును,ఆహార నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డైనింగ్ హాల్,తరగతి గదులు,మరుగుదొడ్లలో పారిశుధ్య లోపాలను గమనించి సంబంధిత అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లలో నిరంతరం నీరు వృథాగా ప్రవహించడం,దుర్వాసన వెదజల్లడం,పరిశుభ్రత లేకపోవడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ బాధ్యులైన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య లోపాల వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్న కలెక్టర్,పాఠశాల ఆవరణ,తరగతి గదులు,భోజనశాల,వసతి గృహాలు,మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు తాత్కాలిక సిబ్బంది పనితీరుపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని,పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి,కాజీపేట తహసీల్దార్ రాజు,సోషల్ వెల్ఫేర్ డిసివో సుధా కృష్ణ,పాఠశాల ప్రిన్సిపల్ వీరాచారి,ఇన్చార్జి కేర్ టేకర్లు జ్యోతి,స్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## శివాజీనగర్‌లో పోచమ్మ అమ్మవారి మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

అల్లపూర్ జులై 3 (వాయిస్ టుడే ): శివాజీనగర్‌లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ నూతన దేవాలయ యంత్ర, విగ్రహ, సింహవాహన, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏ. లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



వాయిస్
VOICE OF PRAJALU

హైదరాబాద్
శనివారం 4 జూలై 2026



## నూతన రేషన్ దుకాణం ప్రారంభం


కరీంనగర్,జూలై 03(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని 2వ డివిజన్ చంద్రపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ చౌకధరల రేషన్ దుకాణాన్ని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సులభంగా అందేలా నగరంలో అవసరమైన ప్రాంతాల్లో ప్రజా సౌకర్యాలను విస్తరిస్తున్నామని తెలిపారు.కొత్త రేషన్ దుకాణం ఏర్పాటు వల్ల చంద్రపురి కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన ప్రజా పంపిణీ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ సేవలను కూడా మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నగర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని,ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మేయర్ స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. కొత్త రేషన్ దుకాణం ప్రారంభం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ నగర మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు,స్థానిక ప్రజలు, సంబంధిత శాఖ అధికారులు మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## 37వ డివిజన్‌లో రూ.77 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఓపెన్ జిమ్ ప్రారంభం

కరీంనగర్,జూలై 03(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 37వ డివిజన్‌లో రూ.77 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు,సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రోడ్లు, డ్రైనేజీలు,పారిశుద్ధ్యం,తాగునీటి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆధునిక ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు.ఈ ఓపెన్ జిమ్ స్థానిక యువత, మహిళలు,వృద్ధులు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతిరోజూవినియోగించుకునేలా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు,స్థానిక కార్పొరేటర్ ఏపీపీ చంద్ర,కార్పొరేటర్లు దేవసాని సరస్వతి,తోట అనిల్,తాటి ప్రభావతి, బండ రమణారెడ్డి,బండారి వేణు, సోమిడి వేణు,భూపతి రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విమానాశ్రయం వద్ద వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,(వాయిస్ టుడే)జూలై 3: మూడు రోజుల పాటు తిరుపతి జిల్లాలో పర్యటించి, పలు అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని, పర్యటనను అత్యంత విజయవంతంగా ముగించుకుని తిరుగుప్రయాణమైన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఈరోజు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద గౌరవపూర్వకంగా సాదర వీడ్కోలు పలకడం జరిగింది.ఈ సందర్భంగా మన కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, నియోజకవర్గ ప్రజలు తరఫున ధన్యవాదాలు తెలియజేశాను. చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కట్టుబడి ఉంటాం.

# అప్పులపై వాస్తవాలు చెబితే కేటీఆర్, హరీశ్‌కు అక్కసు

### 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారు

### టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

### బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారు ఒప్పందంతో ఢిల్లీలో దోస్తీ



కరీంనగర్,జూలై 03(వాయిస్ టుడే): నగరానికి వచ్చిన టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం వి-పార్క్ హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు.అనంతరం పీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నిన్న నేడు జరుగుతున్న తతంగాన్ని ప్రజలు చూస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో ఉన్న వాస్తవాలు చెప్పినందుకు హరీష్ రావు కేటీఆర్ అక్కసు వెళ్ళగకుతున్నారు.కార్పొరేషన్ వ్యవస్థతో సొసైటీలు ఏర్పాటు చేసి ముందస్తు ఆలోచన లేకుండా ఇష్టం వచ్చినట్లుగా అప్పులు తీసుకురావడం వల్ల నేడు ప్రజలపై భారముగా మారింది.2023 కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలకు 60 వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వాయిదా పద్ధతిలో వడ్డీలు కడుతున్నాం ఇది వాస్తవం.వాళ్ళు చేసినా అప్పు ఎనిమిది లక్షల కోట్లపై మాటే. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ కు మరొకసారి అధికారం ఇస్తే రాష్ట్రానికి కుదవ బెడతారని ప్రజలు బిఆర్ఎస్ ను గద్దె దింపారు. తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 0 సీట్లు ఇచ్చి,వారి పరిపాలనకు వారి పార్టీకి స్వస్థి పలికారు.పదేళ్ల కాలంలో డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు,ప్రభుత్వ ఉద్యోగాలతో ప్రజలకు ఎన్నో ఆశలు చూపించి మోసం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కన్న కళలను నెరవేరుస్తుంది.ప్రతి నియోజకవర్గంలో మూడు వేలకు పైగా ఇందిర మైండ్లను నిర్మిస్తుంది ఇప్పటివరకు దాదాపు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించడం జరిగింది.వారి హయాంలో నాలుగైదు వేల రూపాయలు కరెంటు బిల్లులు చెల్లిస్తే మా ప్రభుత్వం 200 యూనిట్ల వరకు పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఉచిత విద్యుత్ అందిస్తుంది.15 ఊరడించి పదివేల రుణమాఫీ మీరు చేయకపోతే మేము ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది.కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలను గోదావరి పాలు చేశారు.నాటి కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో మీ కనుసన్నలలో నడిచిన ఇసుక మాఫియా,నేరెళ్ల బాధితులను సంసారానికి పనికిరాని విధంగా కొట్టిన తీరు నాకు తెలుసు,అడ్డుపడిన యువకులను పోలీసులతో కొట్టించిన సంఘటనలు తెలుసు,బిఆర్ఎస్ చేసిన ప్రతి నిర్వాకం ప్రజల మనసుల్లో ఉంది.రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన సమర్థవంతమైన పరిపాలన కొనసాగుతుంది,పదేళ్లలో 25వేల విదేశీ పెట్టుబడింది తీసుకురాలేకపోయారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ఆరు లక్షల కోట్ల విదేశీ పెట్టుబడిని తీసుకురావడం జరిగింది.స్థానిక జిల్లా వాసి బండి సంజయ్ బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకటని అంటున్నారు,పదేళ్ళు కేంద్రంలోని మోడీ సర్కారుకు బిఆర్ఎస్ అన్ని విధాలుగా సహకరించిన విషయం మరిచారు. రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి ఎన్నికలు, పార్లమెంట్ స్పీకర్,డిప్యూటీ స్పీకర్ ఎన్నికల్లో తలాకు బిల్లు ఆఖరికి రైతు వ్యతిరేక చట్టాలకు కూడా బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు బిజెపికి ఓటు వేశారు.లోపాయకారి ఒప్పందంతో ఢిల్లీలో పని చేశారు.ఇక్కడ మాత్రం పైకి శత్రువులుగా నటించారు.నితిన్ నబీ ప్రతి సమావేశం అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అదానీలను, అంబానీలను, సంపన్నులను పెంచి పోషించడం తప్ప ప్రధాని మోడీ ఏం ఘనత సాధించారో ప్రజలకు చెప్పాలి. మతాలు కులాలు మధ్య చిచ్చుపెట్టి గెలవాలని చూసే మీకు తెలంగాణలో నూకలు చెల్లాయి.దేవుడి పేరుతో ఇంకా ప్రజలను మోసం చేయాలని చూస్తే వారు నమ్మే పరిస్థితి లేదు.మాకు ఏ పార్టీ ఏమి ఇచ్చిందని,మా జీవన ప్రమాణాలు ఏమైనా పెరిగినయా అని ప్రజలు అడుగుతున్నారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఊట్కూరు నరేందర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, హుజురాబాద్ నియోజకవర్గం ఒడితల ప్రణవ్,రాజన్న సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్లు ఆకుల నరసయ్య, మహేష్, నాయకులు ఉప్పుల అంజని ప్రసాద్, అన్నమనేని నర్సింగరావు,వెలిచాల తిరుమలరావు,మల్లికార్జున రాజేందర్, ఎం డి తాజ్,కొర్వి అరుణ్ కుమార్,ముత్యం శంకర్ గౌడ్,గుమ్మడి రాజ్ కుమార్,వరాల నర్సింగం,ఆకుల ఉదయ్,కాంతాల జగన్ రెడ్డి,పడాల అజయ్ గౌడ్,మునిగంటి అనిల్, భాస్కర్ నాయక్,పర్వత మల్లేశం,సిరాజు హుస్సేన్,పత్తి కృష్ణారెడ్డి, వాసిరెడ్డి దుర్గారెడ్డి,వంగల విద్యాసాగర్,పడిశెట్టి భూమయ్య, రామిడి రాజిరెడ్డి, పంజాల స్వామి గౌడ్,చర్ల పద్మ,కామ్ రెడ్డి రామ్ రెడ్డి,ముద్దసాని క్రాంతి, రాచర్ల పద్మ, కుంభాల రాజ్ కుమార్, మీస రమాదేవి,ఇమ్రాన్,మంద మహేష్, హస్త పురం రమేష్,ఎండి చాంద్,పోరండ్ల రమేష్, ఫహాద్, ఎర్ర శ్రీనివాస్,బొబ్బిలి విక్టర్, సరోజ,వీర దేవేందర్, కపిల్ మాధవ్, సుదర్శన్,ఇమ్రాన్ గని,సత్తినేని శ్రీకాంత్, గడ్డం శ్రీనివాస్,ఉప్పరి విశాల్,గంగుల దిలీప్, గున్నాల రమేష్, మాలోతు మహాలక్ష్మి,బాబుల్ వర్మ,అజయ్ గౌడ్,శుకూర్, ఆరిఫ్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్, హసీనా, శిల్ప,పెంట శేఖర్,కర్రె పావని,రంగా నాయక్,హనీఫ్ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

### కూన శ్రీశైలం గౌడ్

తిమ్మాపూర్,జూలై 03(వాయిస్ టుడే): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు.బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ గ్రామంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటరు నమోదు కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీయువకులు,ఇళ్లు మారిన వారు,ఇంకా ఓటరు జాబితాలో పేరు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకొని పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.బూత్ స్థాయి అధికారులు,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఓట్ల తొలగింపుతో అధికారంలోకి ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.తమకు వ్యతిరేవర్గానికి చెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నదే కుట్రలో భాగమని ఆయన పేర్కొన్నారు.బీజేపీయేత రాష్ట్రాల్లో అధికారాన్ని పగ్గాలు చేపట్టాలనే ఉద్దేశంతోనే సర్ ప్రక్రియను చేపట్టిందని ఆయన ఆరోపించారు.అర్హులవారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురికాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీడీవో కె.ప్రవీణ్, తహశీల్దార్ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెట్టి రాజు,జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,పార్టీ గుగ్గిళ్ల గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు బైర సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్,చెన్నారెడ్డి, రావుల నర్సయ్య పాల్గొన్నారు

## ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఎస్ హెచ్ జీ మహిళల ఉపాధికి మార్గం

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### తంగళ్ళపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా,తంగళ్ళపల్లి, జూలై 03(వాయిస్ టుడే): ఇందిరా మహిళా శక్తి యూనిట్లు మహిళా సంఘాల ఆర్థిక ప్రగతి కి దోహదపడు తున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండల కేంద్రం లో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళలు వెంకటసాయి కోల్డ్ ప్రెస్ ఆయిల్ అండ్ ఫ్లోర్ మిల్ యూనిట్, కోవిదా మిల్క్ పాయింట్ ఏర్పాటు చేసుకోగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రారంభించారు. వాటి పని తీరు, ఉపాధి, ఆదాయం తదితర వివరాలను మహిళలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కింద రెండు యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. ఒక యూనిట్లో కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్, పిండి గిర్ని, ఇతర దాదాపు ఆరు యంత్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు రూ. 11 లక్షల 50 వేలతో యూనిట్ ప్రారంభించారని వివరించారు. దీనికి పీ ఎం ఎఫ్ ఎం ఈ కింద రూ . 3 లక్షల 50 వేల సబ్సిడీ అందుతుందని వెల్లడించారు. అలాగే మరో మహిళ డైరీ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, దీనికి మహిళా సంఘాల నుంచి దాదాపు రూ.5 లక్షల రుణం ఇప్పించామని తెలిపారు. ఇక్కడ ఇతర డైరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యూనిట్లు ఏర్పాటు చేయడంతో ఉపాధితోపాటు మహిళా సాధికారతకు దోహదం చేస్తుందని వివరించారు. నిన్న బ్యాంకర్ల సమావేశంలో ఇదే విషయంపై చర్చించి.. మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ మహిళా, పురుష అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సేథీ (R SETI) ఆద్వర్యంలో అందుబాటులో ఉందని వెల్లడించారు. శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించేందుకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఏఎంసీ వైస్ చైర్మెన్ నర్సింగం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఇంచార్జి ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ మీర్జా, సర్పంచ్ లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలను ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే: మాజీ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్, జూలై 03(వాయిస్ టుడే): చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు,నేత కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నగరంలోని కొత్తపల్లిలో జరిగిన చేనేత పారిశ్రామిక,సహకార సంఘం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,పాలక వర్గాన్ని సన్మానించారు.ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణలో చేనేత కార్మికులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమే. సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతోనే,రాష్ట్ర ప్రజలకు పండుగల సందర్భంగా అందించే చీరల తయారీ బాధ్యతలను కేసీఆర్ ప్రభుత్వం వారికి అప్పగించింది అని గుర్తు చేశారు.ప్రస్తుత ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు.వస్త్రాల టెండర్లను ఇతర రాష్ట్రాలకు అప్పగించడం ద్వారా స్థానిక చేనేత కార్మికుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనివల్ల కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు.రాబోవు రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రభుత్వం రాగానే మళ్లీ చేనేత కార్మికులను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ వాసాల రమేష్, చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మునిందర్,ఉపాధ్యక్షులు చంద్రమౌళి,కార్యదర్శి హనుమాండ్లు, మేనేజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# మహిళా సాధికారతే మోదీ లక్ష్యం

### చట్టసభల్లోనూ త్వరలోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అందించి తీరుతాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి



కరీంనగర్, జూలై 03(వాయిస్ టుడే): మహిళా సాధికారతే మోదీ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు మోదీ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు.మోదీ స్ఫూర్తితోనే తాను సైతం ఆటోలు,కుట్టు మిషన్లను పంపిణీ చేస్తూ మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.అతి త్వరలోనే చట్ట సభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పార్లమెంట్, అసెంబ్లీలలో సైతం నూటికి 33 శాతం మంది మహిళా ప్రజా ప్రతినిధులు రాబోతున్నారని చెప్పారు.ఎల్ఎండీ కాలనీలోని మహిళా శిశు వికాస కేంద్రానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ విచ్చేశారు.మహిళా శిశు వికాస కేంద్రం నిర్వాహకురాలు సుధ విజ్ఞప్తి మేరకు సీఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన కుట్టు మిషన్లను మహిళలకు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మహిళా ఆర్థికాభివృద్ధి సంఘం ఛైర్మన్ శోభారాణి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు,జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ మహిళాభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు బండి సంజయ్ చేస్తున్న సేవలను కొనియాడారు. గతంలోనూ ఆటోలను పంపిణీ చేశారని,ఇప్పుడు కుట్టు మిషన్లను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ మహిళలకు సీఎస్సార్ నిధులతో కుట్టు మిషన్ల పంపిణీ చేయడం చాలా సంతోసంగా ఉంది.గతంలోనూ ఆటోలను అందించిన.దాదాపు వెయ్యి కుట్టు మిషన్లను అందించిన. ట్రాలీ ఆటోలను కూడా అందించిన. వాటిని మహిళలు విజయవంతంగా నడుపుతున్నారు. కుట్టు మిషన్లను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నా.నిజానికి ఇల్లాలు లేనిదే ఇల్లు గడవదు.మహిళలు లేనిదే స్రుష్టే లేదు.కుటుంబాన్ని నడిపే శక్తి మహిళలదే.ఆదిపరాశక్తి మహిళ. మహిళలకు ఆర్థిక,రాజకీయ స్వతంత్ర్యం వచ్చినప్పుడే దేశం బాగుపడుతుంది. అందులో భాగంగా గతంలో ఎన్నడూ లేనంతగా మోదీ ప్రభుత్వదం అనేక పథకాలను ప్రవేశపెట్టారు.అందులో కొన్ని మాత్రమే మీ ముందుంచుతా. ఉజ్వల యోజన కింద దాదాపు 9 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి 11 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించారు.దేశంలో 4 కోట్ల ఇండ్లను నిర్మించి మహిళల పేరిటే అందిస్తున్నారు.మరో 3 కోట్లను నిర్మిస్తున్నారు.ప్రధానమంత్రి మాత్రు వందన యోజన కింద గర్భిణీ మహిళలకు మొదటి బిడ్డకు 5 వేలు, రెండో బిడ్డ ఆడపిల్ల పుడితే 6 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు.మిషన్ శక్తి పథకం కింద 2021 నుండి 26 వరకు గత ఐదేళ్లలో దాదాపు 21 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించారు.ముద్రా యోజన కింద అందిస్తున్న మొత్తం 57 లక్షల కోట్ట రూపాయలను మంజూరు చేస్తే అందులో దాదాపు 70 శాతం మంది మహిళలకే అందించారు.భేటీ బచావో,బేటీ పడావో కింద ఆడపిల్లల చదువు కోసం ఏటా వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు.సుకన్య సమృద్ధి యోజన కింద ప్రభుత్వ మద్దతుతో లక్షలాది ఖాతాలు తెరిచి పొదుపు పథకాన్ని అమలు చేస్తున్నారు.నమో డ్రోన్ దీదీ పథకం పేరుతో ఇప్పటి వరకు మహిళలకు 15 వేల డ్రోన్లను అందజేశారు. ఇవిగాకుండా జన్ ధన్ యోజన కింద మహిళల పేరుతో కోట్ల సంఖ్యలో బ్యాంకు ఖాతాలు తెరిచి సంక్షేమ పథకాల నగదును నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్నారు. గ్రామీణ మహిళలకు ఇంటింటికీ తాగునీటి కనెక్షన్లు అందించారు. మహిళల కోసం 181 హెల్ప్‌లైన్,వన్ స్టాప్ సెంటర్లతోపాటు మహిళల భద్రతకు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.నారీ శక్తి వందన్ అధినీయం కింద చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయించినం.అతి త్వరలోనే పార్లమెంట్ లో బిల్లును ఆమోదింపజేసి నూటికి 33 శాతం మంది మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టేలా చేస్తాం అన్నారు.



## తీన్మార్ మల్లన్న ఆశయాల కోసం చక్రం తిప్పిన టీఆర్పీ

### కరీంనగర్ నుంచి భువనగిరి సభకు సైకిల్ యాత్ర శ్రీకారం

### టిఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా

కరీంనగర్, జూలై 03(వాయిస్ టుడే): బహుజన రాజ్యాధికార సాధన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ నుంచి భువనగిరి వరకు సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా పార్టీ నాయకులతో కలిసి జెండా ఊపి యాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరిలో జూలై 5న నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి విజయభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడుతూ,తీన్మార్ మల్లన్న ఆశయమైన బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు రాజకీయ రాజ్యాధికారం సాధించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా కష్టపడేది బీసీలు అయినా,అధికారాన్ని అనుభవిస్తున్నది మాత్రం కొద్దిమంది అగ్రవర్గాలేనని విమర్శించారు. రాజకీయ అధికారమే సామాజిక, ఆర్థిక,విద్యా అభివృద్ధికి మూలమని పేర్కొంటూ ఇకపై బీసీలను ఓటు బ్యాంకులుగా మాత్రమే ఉపయోగించుకునే రాజకీయాలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.పిడికెడు మంది చేతుల్లో బందీగా ఉన్న అధికారాన్ని ప్రజల చేతుల్లోకి తీసుకురావడమే సమరభేరి లక్ష్యమని తెలిపారు. జూలై 5న భువనగిరిలో జరిగే విజయభేరి సభకు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలు,యువత,విద్యార్థులు, మహిళలు,కార్మికులు,రైతులు వేలాదిగా తరలివచ్చి మన ఐక్యతను చాటాలని,తెలంగాణ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలకాలన్నారు.ఇప్పటికే ఈ విజయభేరీ సభతో అగ్రవర్ణాల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని, సభ విజయంతో అగ్రవర్ణాల దుకాణాలు మూతపడుతాయని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జింక లావణ్య,జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా,చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల వెంకటేష్,జిల్లా నాయకులు మహబూబ్ అలీ,కొత్తపల్లి మండల అధ్యక్షుడు ఓర్సు రాజు,నాయకులు దారంగుల గణేష్,కోరే గంగ,రవితేజ, సూతరి సాధనందం,అనిల్ పాల్గొన్నారు.



## గంభీరావుపేటలో అధునాతన రైతు మార్కెట్ నిర్మాణం

### కేసిఆర్ రైతు మార్కెట్ పేరిట నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్

### రైతు మార్కెట్ నిర్మించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ని కలిసిన గంభీరావుపేట పాలకవర్గ సభ్యులు

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 03 (వాయిస్ టుడే): గంభీరావుపేట మండల కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరో కీలక హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ప్రజలకు, వ్యాపారులకు ఎంతో ఉపయోగపడేలా ఆధునాతన డైలీ కూరగాయల మార్కెట్ షెడ్‌ను నిర్మించి ఇస్తానని ఆయన ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్ లో గంభీరావు పేట మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపం లో మోడల్ కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మించాలని కోరారు. ప్రస్తుతం వ్యాపారులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వారి విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన కేటీఆర్, మార్కెట్‌ను 'కేసీఆర్ కూరగాయల మార్కెట్' పేరిట తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని ప్రకటించారు. ఈ మార్కెట్ నిర్మాణంతో కూరగాయల వ్యాపారులకు శాశ్వత వసతి, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అడగగానే స్పందించి మార్కెట్ నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్ కి బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్యార దేవరాజు, ఎగదండి స్వామి, రెడ్డి మల్ల రాజనర్సు, పిట్ట శ్రీమతి, అర్జున్, చిలుక ప్రశాంత్, పార్టీ మండల అధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు, చేరాల నిఖిల్ గౌడ్, ఈరవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### కరీంనగర్ ఆర్డీవో యం.షర్మిల



కరీంనగర్, జూలై 03(వాయిస్ టుడే): ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కరీంనగర్ ఆర్డీవో ఎం షర్మిల అన్నారు.అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ యువజన సమితి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడు దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆర్డిఓ యం.షర్మిల ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కరీంనగర్ ఆర్డీవో యం.షర్మిల మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను వాడటం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ప్లాస్టిక్ తయారీలో వాడిన రంగుల విష రసాయనాలు నీటిలో కలిసినప్పుడు జల కాలుష్యం ఏర్పడి సున్నితమైన జీవాలు అంతరించిపోతాయని అన్నారు. ప్లాస్టిక్ బ్యాగులతో మానవ మనుగడకు ప్రమాదం పొంచి ఉందన్నారు బట్ట సంచులు గన్ని పేపర్ బ్యాగులను వాడి పర్యావరణాన్ని కాపాడాలి అన్నారు.ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి జెక్కని సాయిరాం, మాంగల్యం ఫౌండేషన్ చైర్మన్ బత్తిని కీర్తిలత పాల్గొన్నారు.

## రైతు బజార్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



కాజీపేట,వాయిస్ టుడే: మడికొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దువ్వ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ రైతు బజార్ షాప్‌ను శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు దువ్వ శ్రీకాంత్ దంపతులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని షాప్ యజమానులకు ఆకాంక్షించారు. రైతు బజార్ ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,డివిజన్,మండల స్థాయి ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్, జూలై 03(వాయిస్ టుడే): మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గం సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గా తెలంగాణ మల్లీ దశ ఉద్యమకారుడు ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని తెలంగాణ చౌక్లో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నవీన్ రెడ్డి మరియు తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి14 డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్,మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ హాజరయ్యి మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో అనేక లాటి దెబ్బలకు కేసులకు వెనుకడగకుండా ఉద్యమం నిర్వహించిన నాయకుడని కొనియాడారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రాగానే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియమిస్తే రాష్ట్రంలోనే ఆదర్శ గ్రంథాలయంగా విద్యార్థులకు యువకులకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించి వారికి గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషిచేసిన యువకుడు రవీందర్ రెడ్డిని కొనియాడారు.కెసిఆర్,కేటీఆర్ కు నమ్మిన బంటుగా పనిచేస్తూ గంగుల కమలాకర్ కు రామ బంటు లాగా ఉమ్మడి జిల్లాలో ఉన్న మాజీ మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రజాప్రతితులందరి సహకారంతో గ్రంథాలయాన్ని ఒక దేవాలయంగా మార్చడంతో పాటు రాష్ట్రంలోనే ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దిన యువ నాయకుడు రవీందర్ రెడ్డిని వారు చేస్తున్న కృషి చూసిన కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ రామగుండం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్చార్జిగా నియమించడం జరిగిందని భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రానున్న రోజులో మరిన్ని ఉన్నత పదవులు అవరోదించాలని ఆశిస్తూ మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు బిఆర్ఎస్ జిల్లా విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, యువజన విభాగం నాయకులు నేతి కుంట హరీష్ జి రవి నాయక్,సాయి జీవన్ వర్మ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

మక్తల్ జులై 3 వాయిస్ టుడే ప్రతినిధి : ఉచిత కంటి పరిక్ష శిబిరం అధ్యక్షుడు లయన్ సత్యాంజనేయులు అధ్యక్షతన అనుగొండ శ్రీనివాసులు డిస్ట్రిక్ విజన్ ఛైర్మెన్ ఆధ్వర్యంలో రామ్ రెడ్డి లయన్స్ కమిటీ ఆస్పత్రి ఎనుగొండ మహబూబ్నగర్ వారి సహకారంతో ఉచిత కంటి పరిక్ష శిబిరం నిర్వహించడం జరిగినది. ఇట్టి శిబిరంల ఆప్తాల మిస్ట్ జ్యోతి గారు,100 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 46 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు మహబూబ్నగర్ రామిరెడ్డి లైన్స్ కంటి ఆసుపత్రికి ఉచిత బస్సులో పంపడం జరిగినది. వారికి ఉచిత భోజన వసతి సదుపాయాలతో ఆపరేషన్ చేసి ఉచితంగా బస్సులో మక్తల్ కు తిరిగి పంపడం జరుగును. ఇట్టి కార్యక్రమంలోసభ్యులు లయన్ అంజన్న ప్రసాద్ కోశాధికారి లయన్ ఎస్ రమేష్ రావు పాస్ట్ రీజన్ చైర్ పర్సన్ లయన్ జి జైపాల్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ లయన్ టి నాగరాజు ప్రెసిడెంట్ ఎలెక్ట్ మరియు లైన్ బి అంబాదాసు రావు కోశాధికారి ఎలక్ట్ పాల్గొనడం జరిగినది.



# వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా...

### సీఎం సహకారంతో అత్యధిక నిధుల మంజూరు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### రూ.3.21 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాజీపేట, (వాయిస్ టుడే) : వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని 46,64 డివిజన్లలో రూ.3.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఫుట్‌పాత్‌లు,వ్యాయామ పరికరాలు,సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజీల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి అత్యధికంగా నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు. సీసీ రోడ్లు,ఇతర అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.



### అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరం..

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,64వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల శ్రీను,46వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ శ్రీకాంత్,మెట్టుగుట్ట దేవస్థానం చైర్మన్ పైడిపాల రఘుచందర్‌తో పాటు జిల్లా, నియోజకవర్గ, మండల, డివిజన్, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.